తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

కరీంనగర్

epaper.vaartha.com WWW.VAARTHA.COM fb.com/vaartha

PUBLISHED FROM KARIMNAGAR, WARANGAL, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-3-2023 మంగళవారం సంపుటి : 29
సంచిక : 49, పేజీలు : 8+16 వెల : 6.50

నేడు మళ్లీ విచారణ

సోమవారం ఢిల్లీలో ఇడి విచారణ అనంతరం కారులో కవిత

లిక్కర్ స్కాంలో సోమవారం కవితను సుదీర్ఘంగా ప్రశ్నించిన ఇడి

పదిన్నర గంటలుపైగా సాగిన విచారణ

విడియో రికార్డింగ్ చేసిన ఇడి అధికారులు

విజయచిహ్నం చూపుతూ బయటకు వచ్చిన కవిత

రాత్రి పొద్దుపోయాక ఇడి ఆఫీసు నుంచి ఇంటికి చేరిక

హైదరాబాద్, మార్చి 20. ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణంలో బిఆర్ఎస్‌సి ఎంఎల్‌సి, తెలంగాణ సిఎం కెసిఆర్ తన య కవిత ను ఢిల్లీలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికా రులు రెండవసారి పదిన్నర గంటల పాటు సుధీర్ఘంగా విచారించారు. ఉదయం 10.45 గంటలకు మొదలైన కవిత విచారణ రాత్రి 9.15 గంటల వరకు కొన సాగింది. సాయంత్రం గంట పాటు భోజన విరామం ఇచ్చిన ఈడీ అధికారులు మధ్యలో ఒకసారి టీ బ్రేక్ ఇచ్చారు. సోమవారం రాత్రి విచారణ ముగిసిన అనంతరం ఈడీ ఆఫీస్ నుంచి బయటకు వచ్చిన కవిత ≫2

థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు..

రాజశేఖర్ భార్య హైకోర్టులో పిటిషన్

సాగుతున్న పేపర్ లీక్ స్కాం విచారణ

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో సిట్ విచారణ మూడవ రోజు కు చేరింది. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న రాజశేఖర్, ప్రవీణ్, రేణుకల తో పాటు వీరికి సహకరించిన మరో ఆరు గురిని సిట్ అధికారులు హిమాయత్‌నగర్‌లోని సిట్ కార్యాలయంలో ఆరు గంటలకు పైగా విచారిం చారు. వీరిని శనివారం నుంచి సిట్ అధి కారులు విచారిస్తుండడం తెలిసిందే. ఈ ≫7

లక్ష కుట్రలు ఛేదించాం

వేల దాడులు తిప్పికొట్టాం

బిజెపి బరితెగింపు దాడులు చేస్తోంది

మళ్లీ బిఆర్ఎస్‌కే అఖండ విజయం

పార్టీ శ్రేణులకు సిఎం కెసిఆర్ ఆత్మీయ సందేశం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి20: ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రమే బాగుంటే సరిపో దని... దేశంమొత్తం బాగుండాలని బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేర్కొన్నా రు. 'అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్' నినాదంతో దేశం కోసం ముందుకు పోదామని పార్టీ శ్రేణులకు కెసిఆర్ పిలుపునిచ్చారు.పార్టీబలోపేతమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నది. వచ్చే నెల 29 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే భారత్ రాష్ట్ర సమితి నేతలకు,శ్రేణులకు సోమవారంనాడు లిఖితపూర్వక ఆత్మీయ సందేశాన్ని ఇచ్చారు. పురిటిగడ్డపై ≫2

17.78 cm SmartPlay Studio (Available from Zeta variant onwards)

High Ground Clearance and SUV-like Stance

Auto Gear Shift

Spacious and Comfortable Interiors

1.2L VVT Petrol Engine

NEXA Safety Shield
Standard Across All Variants

- DUAL FRONT AIRBAGS
- ABS WITH EBD
- PEDESTRIAN PROTECTION COMPLIANCE
- COMPLIANT WITH -
  - FULL FRONTAL IMPACT
  - FRONTAL OFFSET IMPACT
  - SIDE IMPACT

Features and accessories shown may not be part of standard fitment. Black Glass Shade on the vehicle is due to the lighting effect. Images used are for illustration purposes only.

VISIT YOUR NEAREST NEXA DEALERSHIP OR LOG ON TO www.nexaexperience.com TO AVAIL EXCITING OFFERS.

Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

HYDERABAD: NEXA RAIDURGAM (PAVAN MOTORS PVT. LTD. PH: 04071327134), NEXA LUMBINI PARK (RKS MOTORS PH: 04067263307), NEXA MALAKPET (GEM MOTORS INDIA PVT LTD PH: 04047474949), NEXA KUKATPALLY (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326576), NEXA GACHIBOWLI (JAYABHERI AUTOMOTIVE PH: 04067263427), NEXA QCITY ROAD (SAI SERVICE PVT LTD PH: 04066588133), NEXA BANJARA HILLS (VARUN MOTORS PH: 04067263433), NEXA JUBLIEE (RKS MOTORS PH: 04066588489), NEXA LB NAGAR (KALYANI MOTORS PH: 04071326633), NEXA MUSHEERABAD (THE MITHRA AGENCIES PH: 04067263455), BEGUMPET: NEXA BEGUMPET (VARUN MOTORS PH: 040-71327598), ATTAPUR: NEXA ATTAPUR (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071328907), MIYAPUR: NEXA MIYAPUR (JAYABHERI AUTOMOTIVE PH. 9100053502), SECUNDERABAD: NEXA BOWENPALLY (AUTOFIN LIMITED PH: 04071326637), NEXA SAINIKPURI (VARUN MOTORS PH: 04071326630), MAHABUBNAGAR: NEXA MAHABUBNAGAR SOUTH (SRI JAYARAMA MOTORS PVT. LTD. PH: 04071326553), KARIMNAGAR: NEXA RAMPUR (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326572), WARANGAL: NEXA WARANGAL EAST (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326593), NIZAMABAD: NEXA NIZAMABAD EAST (VARUN MOTORS PH: 04071326631), KHAMMAM: NEXA WYRA ROAD (PARAMSHIVA MOTORS PH: 04071326638), NALGONDA: NEXA NALGONDA NORTH (PAVAN MOTORS PVT LTD PH: 04071326557), MANCHERIAL: NEXA MANCHERIAL CENTRAL (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04067263320).

*Finance scheme details mentioned above are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. For more details, please contact your nearest NEXA dealership. Features and accessories shown may not be part of standard fitment. Black glass shade on the vehicle is due to the lighting effect. Images used are for illustration purposes only. Offers vary across variants. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice.

SMART FINANCE
AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION
Scan to know more.
- Multiple financiers
- Digital Document Upload
- Live Loan status
- Complete transparency (associated fees & charges)

సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన జపాన్ ప్రధాని కిషిడా

భారత్-జపాన్ ద్వైపాక్షికబంధం
మరింత శక్తిమంతం
ప్రధాని మోడీతో జపాన్ ప్రధాని కిషిడా భేటీ

న్యూఢిల్లీ, మార్చి 20: భారత్ జపాన్‌లమధ్య రక్షణరంగం, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు హైటెక్నాలజీ రంగాల్లో పరస్పరసహకారం మరింత పెంపొందించుకోవాలని ఇరుదేశాలప్రధానమంత్రులు నిర్ణయించారు. జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా ఒకరోజుపర్యటననిమిత్తం భారత్‌కు వచ్చిన సందర్భంగా ప్రధానిమోడీతో భేటీ అయ్యారు. ఇరుదేశాలమధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింతమెరుగుపడాలని ఆకాక్షించారు. జి20 అధ్యక్షస్థానంలో ఉన్న భారత్ సదస్సును విజయంతంగా నిర్వహించుకునేదిశగా ప్రణాళికలతోపాటు జి7 దేశాలకు జపాన్ అధ్యక్షత వహిస్తుంది. ఈసందర్భంగానే రెండుదేశాలమధ్య ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న కీలక సమస్యలపైనా చర్చలుజరిపారు. ముందు ప్రతినిధిబృందం స్థాయిలో జరిగిన చర్చలుఫలవంతం అయ్యాయని రెండుదేశాలుప్రకటించాయి. భారత్‌జపాన్ భాగస్వామ్యం శాంతియుతంగా స్థిరంగా కొనసాగాలని కొవిడ్ అనంతర ప్రపంచానికి రెండుదేశాలు కీలకం కావాలని ఆకాంక్షను వ్యక్తంచేసినట్లు విదేశాంగశాఖప్రతినిది అరిందమ్ బాగ్చి వెల్లడించారు. తన పర్యటన రెండుదేశాలమధ్య వ్యూహాత్మక, ప్రత్యేక ప్రపంచ స్థాయి భాగస్వామ్యానికి దోహదంచేస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాది జపాన్ జి7దేశాల అధ్యక్షతస్థానంలో ఉంది. అలాగేభారత్ జి20 దేశాలకు అధ్యక్షస్థానంలో కొనసాగుతున్నది. ఈసందర్భంలోనే జపాన్; భారత్‌లు అంతర్జాతీయంగా ప్రపంచదేశాలతో ఏవిధంగా స్పందించాలన్న అంశంపైనే ఇద్దరిమధ్య కీలక చర్చలు కూడా చోటుచేసుకున్నాయి. దక్షిణచైనా సముద్రజలాల్లో చైనా మిలిటరీ విన్యాసాలను వేగంతంచేయడం, దూకుడు ప్రదర్శిస్తున్న తరుణంలో రెండుదేశాలమధ్య సంబంధాలు ఇపుడు కీలకం అయ్యాయి. గత ఏడాది మార్చిలో భారత్ పర్యటన సందర్భంగా కిషిడా భారత్‌లో వచ్చే ఐదేళ్లలో 3.20 లక్షలకోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించారు.

లీకేజి కేసులో కెటిఆర్‌కు కూడా నోటీసులు ఇవ్వాలి
కెసిఆర్, కెటిఆర్‌లకు లీకేజీతో సంబంధం
కంప్యూటర్లను పర్యవేక్షించే టిఎస్‌టిఎస్ చైర్మన్ కెటిఆర్ బంధువు
కామారెడ్డి జిల్లా బాన్సువాడలో పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

బాన్సువాడ (కామారెడ్డి), మార్చి 20, ప్రభాతవార్త : పబ్లిక్ సర్వీసు కమిషన్ ప్రశ్నపత్రాల లీకేజీలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు, మంత్రి కేటీఆర్‌లకు సంబంధం ఉందని, వారికి కూడా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు ఇచ్చి విచారించాలని కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడలో రేవంత్‌రెడ్డి సోమవారం హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొన్నారు. ఈ సమయంలో సిట్ హైదరాబాద్‌లోని ఆయన ఇంటికి నోటీసులు ఇవ్వడంతో స్పందించారు. కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ వ్యవహారంలో ఇద్దరికి మాత్రమే సంబంధం ఉందని చెప్పారని ఆ ఇద్దరే ముఖ్యమంత్రి, మంత్రి అని ప్రస్తుతం స్పష్టం అయ్యిందని రేవంత్‌రెడ్డి అన్నారు.

పేపర్ లీకేజీ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని ఐటి శాఖకు ఏం సంబంధం ఉంటుందని కేటీఆర్ అంటున్నారని, పబ్లిక్ సర్వీసు కమిషన్ కార్యాలయం రికార్డుల కంప్యూటరీకరణ కేటీఆర్ ఆధ్వర్యంలోనే జరిగిందని రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ సర్వీసెస్ చైర్మన్‌గా జగన్మోహన్‌రావును 2021 కేటిఆర్ నియమనించారని, ఆయన కేటిఆర్‌కు దగ్గర బంధువని వివరించారు. రాజశేఖర్‌ను ఈ సంస్థ నియమించిందని అన్నారు. కేటీఆర్ పిఏ కనుసన్నలలో ఈ నియామకం జరిగిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. 2015లో గంటా చక్రపాణి చైర్మన్‌గా ఉండగా మంత్రి హోదాలో కేటిఆర్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పనితీరును సమీక్షించలేదా అని ప్రశ్నించారు. చైర్మన్, సెక్రటరీ, సెక్షన్ ఆఫీసర్‌కు మాత్రమే ప్రశ్నపత్రం తీసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఐటి శాఖకు, చైర్మన్‌కు తెలియకుండా ప్రశ్నపత్రాలు ఎలా బయటకు వచ్చాయని ఆయన ప్రశ్నించారు. ఈ కేసులో సెక్షన్ ఆఫీసర్ శంకర్‌లక్ష్మిని ఎందకు విచారించడం లేదని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారానికి బాధ్యత వహించాల్సిన చైర్మన్ జనార్థన్‌రెడ్డిని, సెక్రటరీ అనితను ఎందుకు విచారించలేదని ఆయన ప్రశ్నించారు. అన్ని ప్రభుత్వ శాఖల కంప్యూటర్లను టిఎస్‌టిఎస్ సంస్థ ద్వారానే నిర్వహిస్తారని వివరించారు. కంప్యూటర్ల భద్రతపై ఐటి శాఖ సెక్యూరిటీ ఆడిట్ చేస్తుందని ఆయన వివరించారు. తనకు సంబంధం లేకపోతే కేటిఆర్ ఈ వ్యవహారంపై ఎందుకు సమీక్ష నిర్వహించారని ఆయన ప్రశ్నించారు. నోటీసులు కేటిఆర్‌తో పాటు విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డికి, మంత్రి శ్రీనివాసగౌడ్ సిట్ అధికారి శ్రీనివాస్‌కు కూడా ఇవ్వాలని, అప్పుడే ఈ వ్యవహారం వెనుక ఎవరెవరు ఉన్నారన్న విషయం నిగ్గు తేలుతుందని ఆయన సూచించారు. ఈ వ్యవహారంపై వాస్తవాలు మాట్లాడినందుకే సిట్ తనకు నోటీసులు ఇచ్చి వేధించాలని ప్రయత్నిస్తోందని, తాను ఈ నోటీసులను స్వాగతిస్తున్నానని అన్నారు. సిట్‌కు తన దగ్గర ఉన్న ఆధారాలు ఇస్తానని, కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వకపోతే కోర్టును ఆశ్రయిస్తానని ఆయన అన్నారు. పందగపూట తనను విచారించేందుకు రమ్మని నోటీసులు ఇవ్వడం కేవలం తనను వేధించడానికేనని రేవంత్‌రెడ్డి అన్నారు.

23న రేవంత్ విచారణ
టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో సిట్ తాఖీదులు

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్ స్కాంపై విచారిస్తున్న సిట్ అధికారులు పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి సోమవారం తాఖీదులు ఇచ్చారు. ఈ నెల 23వ తేదీన విచారణకు రావాలని అందులో కోరారు. ఈ స్కాంలో మంత్రి కెటిఆర్ పిఎ తిరుపతి పాత్ర వుందని రేవంత్ రెడ్డి ఆరోపించడం తెలిసిందే. దీనికి సంబంధించిన ఆధారాలు సమర్పించాలని సిట్ అధికారులు రేవంత్ రెడ్డికి ఇచ్చిన నోటీసు లో కోరారు.

నేడు మళ్లీ విచారణ

≫ విజయ చిహ్నం చూపుతూ తన కారులో ఇంటికి వెళ్లారు. ఇంటి వద్ద ఆమెకు హారతి పట్టి దిష్టి తీశారు. సోమవారం సుదీర్ఘంగా కవితను విచారించిన ఈడీ అధికారులు మంగళవారం మరోసారి విచారణకు రావాలని సూచించారు. మంగళవారం ఉదయం 11 గంటలకు తమ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని కవితకు చెప్పినట్లు సమాచారం. ఈడీ కార్యాలయంలో ఈ నెల 11వ తేదీన కవితను ఈడీ అధికారులు తొమ్మిది గంటల పాటు విచారించడం తెలిసిందే. ఈ విచారణ తరువాత ఈ నెల 16వ తేదీన మరోసారి విచారణకు రావాలని కవితను కోరగా ఆమె సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసి, అనారోగ్య కారణాలతో విచారణకు గైర్హాజర్ అవడం విదితమే. దీంతో ఈడీఅధికారులు మరోసారి కవితకు నోటీసులు ఇచ్చి ఈ నెల 20న విచారణకు రావాలని ఆదేశించారు. ఇందులో భాగంగా కవిత ఆదివారం నాడే ఢిల్లీకి చేరుకుని, తన సోదరుడు మంత్రి కెటిఆర్, ఎంపి సంతోష్‌లతో కలిసి న్యాయ నిపుణులతో చర్చించారు. కాగా సోమవారం ఉదయం 10.45 గంటలకే కవిత ఈడీ కా ర్యాలయానికి విచారణకు చేరుకున్నారు. కవిత విచారణలో ఈడీ అధికారులు ప్రధానంగా ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, రామచంద్ర పిళ్లై వాంగ్మూలం ఆధారంగా ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. ఇదే సమయంలో ఈడీ కస్టడీలో వున్న పిళ్లైని ఉదయం వేళ కవిత సమక్షంలో కూర్చోబెట్టిన ఈడీ అధికారులు రెండు గంటలకు పైగా ప్రశ్నించినట్లు తెలిసింది. ఆ తరువాత సాయంత్రం సెషన్‌లో తీహాడ్ జైల్లో వున్న మనీష్ సిసోడియా, అమిత్ అరోరాలను ప్రత్యేక అనుమతితో తమ కార్యాలయానికి తీసుకువచ్చి కవిత సమక్షంలో ముగ్గురిని విచారించారని సమాచారం. కాగా కవిత విచారణను ఈడీ అధికారులు వీడియో తీశారని తెలిసింది. కవితను అక్రమ నగదు రవాణా నిరోధక చట్టం సెక్షన్ 50 కింద పలు అంశాలపై దీంతో పాటు సెల్‌ఫోన్‌ల ధ్వంసంపైనా ప్రశ్నించారని తెలిసింది. ఈడీ జాయింట్ డైరక్టర్ నేతృ త్వంలో మహిళా అధికారి సమక్షంలో ఈ విచారణ సాగింది.

ఢిల్లీ లిక్కర్ స్కాంలో బిఆర్ఎస్ ఎంఎల్సి కవిత ఈడీ మూడవ విచారణ ముగిసింది. గత డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లోని కవిత ఇంట్లో 7గంటల పాటు సా గిన ఈడీ విచారణ ఈ నెల 11న ఢిల్లీలో రెండవ దఫా విచారణ జరగడం తెలిసిందే. తాజాగా సోమవారం ఉదయం పదిన్నర గంటల సమయంలో ఢి ల్లీలోని సిఎం కెసిఆర్ నివాసం నుంచి కారులో భర్త అనిల్, న్యాయవాదులతో కలిసి కవిత పావు గంట వ్యవధిలోనే ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈడీ కార్యాల యానికి కవిత చేరుకున్న వెంటనే ఆమె భర్త, అనిల్‌తో పాటు న్యాయవాదులను బయట వుండాలని ఈడీ అధికారులు కోరారు. కవిత ఒక్కరినే కార్యాలయంలో అనుమ తించారు. ఉదయం 10.45 గంటలకు మొదలైన విచారణ రాత్రి రాత్రి 9.15 గంటల వరకు సాగింది. మధ్యన ఒకసారి గంట పాటు భోజనం కోసం, ఆ తరువాత టీ బ్రేక్ కోసం పావు గంట విరామం ఇచ్చారు. కాగా కవిత విచారణ ప్రధానంగా ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, రామచంద్ర పిళ్లై వాంగ్మూలం ఆ ధారంగా సాగిందని సమాచారం. ఈ స్కాంలో మొదటి నుంచి ఏం జరిగిందనే విషయాలను పిళ్లై ఈడీ అధికారులకు వివరించడం తెలిసిందే. ఈ కేసులో తాను కవిత కు బినామీగా వున్న ట్లు పిళ్లై చెప్పడం విదితమే. పిళ్లై చెప్పిన వివరాల ఆధారంగా ఈడీ కవితను ప్రశ్న లు అడిగినట్లు తెలిసింది.ఇదేసమయంలో పిళ్లైని, కవిత సమక్షంలో ఒకేసారి వుంచి రెండు గంటల పాటు ఈడీ అధికారులు పదుల సంఖ్యలో ప్రశ్నలు అడిగారని సమాచారం. లిక్కర్ స్కాంకు సంబంధించి హైదరాబాద్‌లో సౌత్ గ్రూ ప్ సమావేశాల గురించి కవితను ప్రశ్నించినట్లు తెలిసింది.వీరిద్దరి విచారణ సమయంలో తాను కవితకు బినామిగా వున్న ట్లు పిళ్లైచెప్పిన విషయాన్ని ఈడీ అధికారులు ప్రస్తావించారని తెలిసింది. కవిత చెప్పిన ట్లుగానే తాను లిక్కర్‌స్కాంలో వ్యవహరించిన ట్లు పిళ్లై తన వాంగ్మూ లంలో వెల్లడించగా ఇదే విషయాన్ని ఈడీ అధికారులు క విత వద్ద ప్రస్తావించి ఆమె అభిప్రాయాన్ని తెలుసుకున్నట్లు సమాచారం. ఇదే సమయంలో పిళ్లై తనవాంగ్మూలాన్ని వెనక్కు తీసుకుంటున్నట్లు సిబిఐ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ గురించి కూడా ఈడీ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. దీంతో పాటు ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు మనీష్ సిసోడియాతో ఎన్ని సార్లు భేటీ అయ్యారనే విషయమై కూడా కవితను ఈడీ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. ఈ స్కాంలో సౌత్ గ్రూప్ నుంచి ఆప్‌కు వంద కోట్ల రూపాయలు వెళ్లిన మాట నిజమేనా? వెళితే ఆ నిధులు ఎలా వెళ్లాయి? అనే అంశాలపై కవితను ఈడీ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. ఢిల్లీలో మద్యం పాలసీలో మార్పులు తెచ్చింది మీరేనా...? ఈ మార్పుల వెనుక ఎవరెవరి పాత్ర వుంది...? మనీష్ సిసోడియాతో మీకు ఎలా పరిచయం అయ్యింది...? ఢిల్లీ సర్కా రుకు సౌత్ గ్రూప్‌కు మధ్యవర్తి మీరేనా...? ఢిల్లీ మద్యం వ్యాపారంతో మీకున్న సంబంధం ఏమిటీ...? ఈ స్కాం లో మీ పాత్ర ఎంతవరకు వుంది...? పిళ్లైకి మీకు మధ్య జరిగిన ఆర్థిక లావా దేవీలు ఏమైనా వున్నాయా...? వుంటే వీటి వివరాలు ఏమిటీ...? రామచంద్ర పిళ్లైతో వ్యాపారం చేస్తే నాతో చేసినట్లు అని మీరు చెప్పిన మాట నిజమా కాదా...? సౌత్ గ్రూపుకు మీకు వున్న సంబంధం ఏమిటీ...? చార్టెట్ ఫ్లైట్‌లో ఢిల్లీకి వెళ్లి ఆప్ నేతలకు 130 కోట్ల రూపాయల లంచం ఇచ్చారన్నది నిజమేనా...? ఈ 130 కోట్ల రూపాయలు ఎక్కడివి...? ఎవరిచ్చారు...? అని ఈడీ అధికారులు కవితను ఒకటికి పలుమార్లు ప్రశ్నించారని తెలిసింది. దీంతో పాటు ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొని అరెస్టయిన వారిని ఇదివరకు ఎప్పుడైనా కలిశారా...? సమీర్ మహేంద్రుతో ఎన్నిసార్లు భేటీ అయ్యారు...? అరబిందో డైరక్టర్ శరత్ చంద్రారెడ్డిని ఎన్నిసార్లు కలిశారు...? వారితో ఎంతకాలం నుంచి పరిచయం వుంది...? ఇందులో లిక్కర్ స్కాం వెలుగుచూసిన తరువాత వేరే ఏదైనా వ్యాపారా లు చేబట్టారా...? అని ఈడీ అధికారులు కవితను ప్రశ్నించారని సమాచారం. ఈ కేసులో ఆధారాలు ధ్వంసం చేసేందుకు సెల్‌ఫోన్లు ధ్వంసం చేసిన మాట నిజమేనా ...? ఎన్ని సెల్‌ఫోన్లు ధ్వంసంచేశారు...? గోరంట్లబుచ్చిబాబు, అభిషేక్ బోయినపల్లికి మీకు వున్న సంబంధం ఏమిటీ...? అని కూడా ఈడీ అధికారులు కవితను ప్రశ్నించారని తెలిసింది. బుచ్చిబాబుతో జరిగిన వాట్సాప్ చాటింగ్ ధ్వంసం గురించి కూడా ఈడీ ప్రశ్నించిందని తెలిసింది. కాగాసాయంత్రం సెషన్‌లో తీహాడ్ జైల్లో ఉన్న మనీష్ సిసోడియా, అమిత్ అరోరాలను ప్రత్యేక అనుమతితో తమ కార్యాలయానికి తీసుకువచ్చి కవిత సమక్షంలో ముగ్గురిని విచారించారని సమాచారం. విచారణ తరువాత కవిత నుంచి ఈడీ అధికారులు సంతకాలు తీసుకున్నారని సమాచారం. ఈ కేసులో అరుణ్ రామచంద్ర పిళ్లై ఈడీ కస్టడీ సోమవారంతో ముగియడంతో కవిత వచ్చిన వెంటనే ఆమె సమక్షంలో పిళ్లైను ఈడీ అధికారులు రెండు గంటల పాటు విచారించి ఆ తరువాత అతన్ని నేరుగా ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు ప రిచి నేరుగా తీహార్ జైలుకు రిమాండుకు తరలించారు. విచారణ సుధీర్ఘంగా సాగడంతో అరెస్టుపై వార్తలు.. 9గంటలకు బయటకు రావడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో సంతోషం. ఇదిలావుండగా లిక్కర్ స్కాంలో కవితను ఈడీ అధికారులు పదిన్నర గంటలపాటు సుధీర్ఘంగా విచారించడంతో ఒక దశలో ఆమెను అరెస్టు చేస్తారేమోనని వార్తలు వెలువడ్డాయి. సాధారణంగా మహిళలను సాయంత్రం ఆరు గంటల తరువాత విచారణ చేసే సాంప్రదాయం లేదని న్యాయవాదులు అంటున్నా పిఎంఎల్ఎ కేసులో వి చారణ ఎవరికైనా ఒకటేనని మరికొందరు అంటున్నారు. దీంతో అరెస్టు తప్పదనే వాదనలను న్యాయ నిపుణులు చెప్పడంతో కవిత అరెస్టు ఖాయమని బిఆర్ఎస్ శ్రేణులు భావించాయి. విచారణ సాయంత్రం ఐదున్నర లేదా ఆరు గంటల వరకు జరుగుతుంద ని, ఆ తరువాత కవిత బయటకు వస్తారని వార్తలు వచ్చాయి. అయితే విచారణ రాత్రి 9 గంటల వరకు సాగింది.. అయితే తొమ్మిది గంటల 15 నిమిషాలకు కవిత ఈడీ కార్యాలయం నుంచి బయటకు రావడంతో బిఆర్ఎస్ శ్రేణులు సంతోషంతో ఊపిరి పీల్చుకున్నాయి. విచారణ తరువాత ఈడీ కార్యాలయం బయటకు వచ్చిన కవిత మీడియాతో మాట్లాడకుండానే నేరుగా ఢిల్లీలోని కెసిఆర్ ఇండటికి వెళ్లారు.

వారం - వర్జ్యం

21-3-2023 మంగళవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
అమావాస్య రా.11-22; పూర్వాభాద్ర సా.05-51
వర్జ్యం తె.03-01 ల 04-32
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

వారఫలం

మేషం: వ్యాపారులకు శ్రమ అధికం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

వృషభం: విద్యార్థులకు విజయం. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

మిథునం: వ్యాపారులకు సమస్యలుంటాయి. కోర్టు తీర్పు సానుకూలం.

కర్కాటకం: ఆర్థికంగా బాగుంటుంది. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

సింహం: శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

కన్య: వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. సహనంతో వ్యవహరించండి.

తుల: ధన లాభం. క్రయ-విక్రయాలు బాగుంటాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి.

వృశ్చికం: దేశాంతర ప్రయాణం చేస్తారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

ధనుస్సు: గృహ సౌఖ్యం. క్రయ-విక్రయాలు లాభదాయకంగా ఉంటాయి.

మకరం: కుటుంబంలో మనస్పర్థలు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

కుంభం: వివాదాలకు దూరంగా వుండడం శ్రేయస్కరం. ధన ప్రాప్తి.

మీనం: వృత్తి రంగాల్లో వున్నవారికి ప్రతికూలతలు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

'ఎపి అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజు'

విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ అసెంబ్లీ చరిత్రలో ఈ మార్చి20 ఒక చీకటి రోజు (బ్లాక్‌డే) అని సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ విమర్శించారు. ఏడు రోజులుగా అసెంబ్లీలో టీడీపీ శాసనసభ్యుడు డోలా వీరాంజనేయ స్వామి స్పీకర్‌ను పదేపదే దుర్భాష లాడతున్నారన్నారు. ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ఏకంగా ఈ రోజు స్పీకర్‌పై దాడికి దిగారన్నారు. ఈ రోజు చరిత్రలో దురదృష్టకరమైన దినమన్నారు.

కుట్రలు ఛేదించాం

≫ గులాబీ పార్టీ మరోసారి బ్రహ్మాండమైన విజయం సాధించడం తథ్యమని... నిరంతరం ప్రజల్లో ఉంటూ పనికిమాలిన పార్టీలు పనికట్టుకొని చేసే దుష్ప్రచారాలను అప్రమత్తతతో తిప్పికొట్టాలని బిఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. నిబద్ధత కలిగిన కార్యకర్తల కృషితో అపురూప విజయాలు సాధించి రెండుసార్లు బిఆర్ఎస్ అధికార పగ్గాలు చేపట్టిందని గుర్తు చేశారు.

ᵒ అన్నంతినో అటుకులు తినో... ఉపవాసం ఉండో 14 ఏళ్ల పేగులు తెటేదాక కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. అధికారం లేకున్నా ఉద్యమకాలంలో జెండా భుజాన వేసుకొని... లాఠీలకు,జైళ్లకు వెరవకుండా రేయింబవళ్లు శ్రమించి పార్టీని కాపాడుకున్న ఘనత గులాబీ సైనికులకే దక్కుతుంది. ప్రజల ఆశీర్వాదం నిబద్ధత కలిగిన లక్షలాది కార్యకర్తల అసమాన కృషితో అపురూప విజయాలు సాధించి రెండుసార్లు బిఆర్ఎస్ అధికార పగ్గాలు చేపట్టింది. పట్టుదల,అంకితభావంతో పనిచేస్తూ కార్యకర్తల బలంతోనే 60లక్షల సభ్యత్వంతో అజేయమైన శక్తిగా బిఆర్ఎస్ ఎదిగింది. పంచాయతీ నుంచి పార్లమెంట్ దాకా ఎవ్వరికీ సాధ్యంకాని ఏకపక్ష విజయాలు సాధిస్తూ రికార్డులను తిరగరాసి 21 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని ఆటుపోటున తట్టుకొని మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతూ గమ్యాలను అందుకుంది' అని పేర్కొన్నారు.

కార్యకర్తల రుణాన్ని ఎన్నడూ తీర్చుకోలేను' అని పేర్కొన్నారు.

ᵒ కష్ట సుఖాల్లో కలిసి నడుస్తూ.. పల్లెల్లో,గల్లీల్లో గులాబీ పతాకాన్ని రెపరెపలాడించి కొండంత అండగా నిలిచిన కార్యకర్తల రుణాన్ని ఎన్నడూ తీర్చుకోలేను. ఇతరులకు పాలిటిక్స్ అంటే గేమ్స్. బిఆర్ఎస్‌కు మాత్రం టాస్క్ రాజకీయాన్ని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే పవిత్ర కర్తవ్యంగా భావించి కొత్త పంథాలో నడుస్తూ కోటీ కాంతులు విరజిమ్మే నేలగా తెలంగాణను తీర్చిదిద్దుకున్నాం. కష్టాలు,కన్నీళ్లు,కరువులతో అల్లాడిన తెలంగాణ ఇవాళ పచ్చని పంటలతో చిరునవ్వులతో కళకళలాడుతుంది. ఆగమైపోయిన తెలంగాణ నేడు కుదుటపడింది. కడుపు నిండా తిని కంటినిండా నిద్రపోతుంది. ఒక్కో పథకం ఒక్కో, ఆణిముత్యమై దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది' అని కెసిఆర్ తెలిపారు. కలలో కూడా ఊహించని కార్యాలను చేపట్టి... అసాధ్యం అనుకున్న పనులు సుసాధ్యం చేసి చూపించి,తెలంగాణను దేశానికి నమూనాగా నిలబెట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వం, అడిగినవి.అడగనవీ.. చెప్పినవీ,చెప్పనవి ఎన్నో పనులు చేస్తూ అందరి బంధువుగా నిలిచాం. ఏ వర్గాన్నీ చిన్నబుచ్చలేదు. ఏ ఒక్కరినీ విస్మరించలేదు. మనకు కులం లేదు. తెలంగాణ సమాజానికి పొత్తుల సద్దిమూట బిఆర్ఎస్, సంపదను పెంచుతూ ప్రజలకు పంచుతూ భారతదేశాన్ని సాకే ఐదు రాష్ట్రాల్లో ఒకటిగా అవతరించి ఉజ్వలంగా వెలుగొందుతున్నది తెలంగాణ. మనం ఇట్లా వుంటే దేశం కథ ఇంకో లెక్కన ఉంది' అని పేర్కొన్నారు.

75 ఏళ్ల స్వతంత్రం తర్వాత కోట్లాది మందికి తాగేందుకు నీళ్లు,తిండి లేదు

ᵒ 75 ఏండ్ల స్వతంత్రం తర్వాత కూడా కోట్లాది మందికి తాగడానికి నీళ్లులేవు. తినడానికి తిండిలేదు. నదులు నిండా నీళ్లున్నా, పొలాలకు సాగునీళ్ల రాలేదు. కరెంట్ కష్టాలు తీరలేదు. అన్నీ వనరులు,వసతులు ఉండి కూడా భారతదేశం భంగపడుతోందని... చైనా,సింగపూర్,దక్షిణ కొరియా లాంటి దేశాలు అద్భుతమైన ప్రగతి సాధిస్తుంటే మనం ఇంకా కుల,మత కుమ్ములాటల్లో మునిగిపోయి ముందడుగు వేయలేకపోతున్నాం. మన రాష్ట్రం బాగుంటే సరిపోదు,దేశం కూడా బాగుండాలి.దేశాన్ని ఇన్నాళ్లు పాలించిన కాంగ్రెస్,బిజెపి పార్టీలకు తెలివి లేదు. విజన్ సంకల్పం లేదు. అందుకే దేశానికి కొత్త అజెండాను నిర్దేశించి,జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసేందుకు భారత రాష్ట్ర సమితిగా మరో ప్రస్థానాన్ని మొదలు పెట్టాం, ఏదైనా పని మొదలు పెడితే... కడదాకా కాడిందించే అలవాటేలేని ఉక్కు సంకల్పం మనది. అబ్కీ బార్ కిసాన్ సర్కార్ నినాదాన్ని ఎత్తుకొని దేశం కోసం బయల్దేరిన బిఆర్ఎస్ పార్టీపై కేంద్రంలోని బిజెపి బరితెగింపు దాడులు చేస్తూ తెలంగాణ ప్రగతికి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోంది' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

భయపడితే తెలంగాణ వచ్చేదా?

ᵒ వేల దాడులు,లక్షల కుట్రలను ఛేదించి గెలిచిన పార్టీ బిఆర్ఎస్, నాడు బిఆర్ఎస్ భయపడితే తెలంగాణ వచ్చేదా? సాహసమే ఊపిరిగా సాగుతున్న ప్రయాణంలో... పార్టీ శ్రేణులే నా బలం, వారే నా బలగం. తెలంగాణ చైతన్యం తొణికిసలాడే గడ్డ. ప్రజలే కేంద్రం బిందువుగా... వారి సమస్యలే ఇతివృత్తంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ సమాజం ఎన్నడూ వదులకోదు. చిల్లర రాజకీయ శక్తులను ఎప్పుడూ ఆదరించదు. తెలంగాణతో బిఆర్ఎస్ పార్టీది పేగుబంధం. పురిటిగడ్డపైన మరోసారి గులాబీ పార్టీ మరోసారి బ్రహ్మాండమైన విజయం సాధించడం తథ్యం. ఇది ఎన్నికల సంవత్సరం.పనికిమాలిన పార్టీలు పనికట్టుకొని చేసే దుష్ప్రచారాలను నిరంతరం ప్రజల్లో వుంటూ అప్రమత్తతతో తిప్పికొట్టాలి. భారత రాష్ట్ర సమితిని మరింత బలోపేతం చేసే బాధ్యత శ్రేణులపైనే ఉంది. ఎన్నటికైనా ధర్మమే జయిస్తుంది' అని కెసిఆర్ అన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:20/03/23

DAY - SINGAM SERIES Dr No:179	DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 324154	1st Prize Rs.100000/- 275483
2nd Prize Rs.7000/- 71930	2nd Prize Rs.7000/- 95296
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
00040 02518 13751 27158 56232	22144 29711 38365 49614 50298
72983 73885 81076 81964 99080	52030 69386 73813 78743 82786
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0356 1511 1801 2160 2362 2499 7914	0268 1569 2253 2265 3469 4036 6507
8022 8454 9028	7530 8781 9034
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0896 2361 2457 3354 3856 3971 4754	0207 0706 1562 1595 2149 2566 3569
6470 6993 7127	3979 7348 7504
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0106 1002 2614 4709 6468 8225 9232	0049 1876 3609 4906 6212 7661 9109
0172 1269 2714 4766 6469 8236 9267	0093 2210 3611 4952 6326 7791 9189
0211 1285 2847 4866 6507 8249 9349	0487 2242 3641 5112 6360 7826 9265
0417 1292 2869 4876 6566 8276 9465	0509 2249 3703 5119 6437 7864 9374
0553 1311 2914 5000 6668 8300 9561	0670 2281 3743 5171 6575 8107 9396
0663 1332 3083 5056 6749 8357 9566	0829 2401 4089 5213 6722 8116 9415
0731 1479 3137 5099 6849 8407 9620	1032 2592 4214 5288 6809 8179 9522
0737 1537 3480 5526 6862 8576 9788	1193 2746 4216 5324 6840 8280 9578
0787 1589 3999 5567 7134 8604 9830	1230 2752 4396 5568 6903 8284 9602
0793 1658 4107 5763 7376 8774 9980	1319 2969 4461 5667 6954 8444 9940
0824 1686 4189 5770 7458 8781	1361 3106 4651 5787 7123 8464
0834 1913 4312 5801 7589 9045	1394 3225 4676 5831 7184 8734
0865 2398 4421 5856 7603 9048	1567 3381 4681 5965 7216 8772
0877

బిజెపి ఎంఎల్‌సి ఆఫర్‌ను తిరస్కరించిన ఆప్ నేత కుమార్‌విశ్వాస్

లక్నో, మార్చి 20: హిందీ కవి, ఆమ్‌ఆద్మీ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన కుమార్ విశ్వాస్‌కు ఉత్తర్‌ప్రదేశ్‌లోని అధికార బిజెపి ఎంఎల్‌సి పదవిని ఆఫర్ చేయగా తిరస్కరించారు. యుపిలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాలకు ఇటీవలే నోటిఫికేషన్ విడుదలైంది. మరోవైపు నామినేటెడ్ పదవులు కూడా ఉన్నాయి. కొంత కాలంగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీరు పట్ల కుమార్ విశ్వాస్ విమర్శలు గుప్పిస్తున్నారు. దాంతో, ఆయన్ని తమ పార్టీలో చేర్చుకునేందుకు బిజెపి యత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎందుకోగాని, బిజెపిలో చేరేందుకు విశ్వాస్ మాత్రం అంతగా ఆసక్తి చూపడం లేదు. అవినీతికి వ్యతిరేకంగా అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమంలో విశ్వాస్, కేజ్రీవాల్ కలిసి పనిచేశారు. అయితే, వారి మధ్య రాజకీయ విభేదాలు తలెత్తడంతో ఆప్ రాజకీయాలకు విశ్వాస్ దూరంగా జరిగారు.

ఓపెన్ యాక్సెస్ కొనుగోలుపై సర్‌చార్జి

తెలంగాణ డిస్కంల ప్రతిపాదనకు ఇఆర్‌సి ఆమోదం

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: ఏప్రిల్ నెల నుండి ప్రారంభం కాబోతున్న 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను విద్యుత్‌ను బహిరంగ మార్కెట్‌లో స్వేచ్ఛాయుత (ఓపెన్‌యాక్సెస్) విధానంలో కొనుగోలు చేసే వినియోగదారుల నుండి అదనపు సర్‌ఛార్జి వసూలు చేసేందుకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు చేసిన ప్రతిపాదనకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (టిఎస్ఈఆర్సీ) ఆమోదం తెలిపింది. ఈ మేరకు సోమవారం ఈ ప్రతిపాదనకు అనుమతినిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించిన రేటులో విద్యుత్ నియంత్రణ కమిషన్ కోత పెట్టింది.

బహిరంగ మార్కెట్‌లో స్వేచ్ఛాయుత విధానంలో విద్యుత్ కొనుగోలు చేసే వినియోగదారులపై అదనపు సర్‌ఛార్జి కింద కిలోవాట్‌కు 9.86 రూపాయల చొప్పున వసూలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించాయి. అయితే విద్యుత్ నియంత్రణ కమిషన్ మాత్రం కిలోవాట్‌కు 39 పైసల చొప్పున అదనపు సర్‌ఛార్జిని వసూలు చేసేందుకు అనుమతినిచ్చింది. తమ వద్ద కాకుండా బయటి విద్యుత్ కేంద్రాల నుండి వినియోగదారులు కరెంటు కొనుగోలు చేస్తే తమకు కలిగే నష్టాన్ని పూడ్చుకునేందుకు అదనపు సర్ చార్జి కింద 9.86 రూపాయలను వసూలుకు అంగీకారం తెలపాలని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదనల కోరాయి. అలాగే అలాగే నిర్ధిష్ట సామర్థ్యం విషయంలో ఫిక్సెడ్ చార్జీల కింద కోటి రూపాయల వరకూ 50.45 రూపాయలు ప్రతిపాదించగా 41.93 రూపాయలు, విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ చార్జీల కింద కిలోవాట్‌కు 1.84 రూపాయలను ప్రతిపాదించగా, 87 పైసలకు, బహిరంగ మార్కెట్‌లో 1970.66 మిలియన్ యూనిట్లు కొనుగోలుకు విద్యుత్ నియంత్రణ కమిషన్ ఆమోదం తెలిపింది.

365 ఎలక్ట్రికల్ చార్జింగ్ స్టేషన్‌లు ఉన్నాయి

రాజ్యసభలో డా.లక్ష్మణ్ అడిగిన ప్రశ్నకు

కేంద్రమంత్రి కృష్ణపాల్ సమాధానం

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: రాష్ట్రాలు సైతం బ్యాటరీ వాహనాలపై టాక్స్ కూడా తగ్గించాలని కేంద్రం నుంచి రిక్వెస్ట్ చేసినట్లు కేంద్ర మంత్రి కృష్ణపాల్ గుర్జర్ సమాధానం ఇచ్చారు. ఈ మేరకు రాజ్యసభలో ఎంపి డా.లక్ష్మణ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో 365 పబ్లిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ చార్జింగ్ స్టేషలు ఉన్నాయని తెలిపారు. ఎలక్ట్రికల్ వాహనాల పెరగడం వల్ల రూ.15000 కిలోవాట్ల విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. గతంలో 10వేల కిలోవాట్లుగా ఉండేదని తెలిపారు. మే 12, 2021 నుంచి ప్రొడక్షన్ లింక్ట్ ఇన్సెంటీవ్ స్కీంను అడ్వాన్స్ కెమిస్ట్రీ సెల్ తయారీలో ఇవ్వడం ద్వారా బ్యాటరీ ధరల తగ్గించే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా ఎలక్ట్రికల్ వాహనాల ధరల సైతం తగ్గుతయాని కేంద్ర మంత్రి తెలిపారు.

ఎలక్ట్రిక్ వాహనాలపై జిఎస్‌టిని 12 శాతం నుంచి 5శాతానికి తగ్గించామని, అదేవిధంగా చార్జింగ్ స్టేషన్‌లపై కూడా 12శాతం నుంచి 5శాతం తగ్గించినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. ఎలక్ట్రికల్ వాహనాలపై బ్యాటరీ ద్వారా నడిచే వాహనాలపై జాతీయ రాహదారులపై సుంకం తగ్గించినట్లు, పర్మిట్ రిక్వైర్‌మెంట్ కూడా తగ్గించినట్లు, గ్రీన్‌పేట్లు ఇస్తున్నామన్నారు.

దేశంలో పెరిగిన విద్యుత్ డిమాండ్

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: దేశంలో క్రమంగా విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతోంది. ఇదే సమయంలో తెలంగాణలో కురుస్తున్న అకాల వర్షాలతో కరెంటు వినియోగం భారీగా తగ్గింది. గత యేడాదితో పోలిస్తే ఈ యేడాది విద్యుత్ వినియోగం పెరిగింది. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశంలో విద్యుత్ వినియోగం 10 శాతం పెరిగి 1375,57 బిలియన్ యూనిట్లకు చేరుకుంది. 2021-22 సంవత్సరంలో సరఫరా అయిన విద్యుత్‌ను ఇప్పటికే అధిగమించినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 1245.54 బిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. తాజాగా ఈ ఏడాది దాన్ని మించిన విద్యుత్ వినియోగం జరిగింది. ముఖ్యంగా వేసవి కాలంలో అధిక విద్యుత్ డిమాండ్ ఉండనుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రానున్న నెలల్లో విద్యుత్ వినియోగం రెండంకెలకు పెరుగుతుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు భావిస్తున్నారు. విద్యుత్ మంత్రిత్వ శాఖ ఈ ఏడాది ఏప్రిల్‌లో దేవంలో గరిష్ట విద్యుత్‌కు డిమాండ్ ఉంటుందని అంచనా వేస్తోంది. 229 గిగావాట్ల విద్యుత్ వినియోగం ఉండే అవకాశం ఉంది. గత ఏడాది ఇదే నెలలో నమోదైన 215.88 గిగావాట్ల కన్నా ఈ ఏడాది ఎక్కవగా ఉండనుందని చెబుతున్నారు. మరోపక్క విద్యుత్ డిమాండ్‌ను అధికమించేందుకు విద్యుత్ మంత్రిత్వ శాఖ అనేక చర్యలు తీసుకుంది. విద్యుత్ కోతలు, లోడ్ షెడ్డింగ్‌లకు వెళ్లవద్దని రాష్ట్రాలకు సూచించింది. దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారితంగా పనిచేసే విద్యుత్ ప్లాంట్లన్నీ ఈ నెల 16వ తేదీ నుండి జూన్ 15వ తేదీ వరకూ పూర్తి స్థాయి స్థామర్థ్యంతో పనిచేయాలని విజ్ఞప్తి చేసింది. దేశంలో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో రాబోయే నెలల్లో గృహోపయోగ, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

1375.57 బిలియన్ యూనిట్లకు చేరిక

తెలంగాణలో భారీగా పడిపోయిన వినియోగం

9,468 మెగావాట్లకు తగ్గిన కరెంట్ డిమాండ్

తెలంగాణలో 186 ఎంయుకు పడిపోయిన డిమాండ్

కాగా తెలంగాణలో విద్యుత్ వినియోగం భారీగా తగ్గిపోయింది. గత వారం రోజుల క్రితం 14700 మెగావాట్లకు పైగా నమోదైన విద్యుత్ డిమాండ్ ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల కారణంగా 9468 మెగావాట్లకు (186 మిలియన్ యూనిట్లు) పడిపోయింది. ఒకానొక దశలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా అత్యధికంగా రికార్డు స్థాయిలో 15254 మెగావాట్ల వినియోగం నమోదైంది. రాష్ట్రం ఏర్పడిన తరువాత విద్యుత్ వినియోగం ఈవిధంగా పెరగడం ఇదే తొలిసారి. గత ఏడాది మార్చి నెలలో 14160 మెగావాట్లు అత్యధిక విద్యుత్ వినియోగం జరగ్గా, ఈ సారి డిసెంబరు నెలలోనే ఆ రికార్డును అధికమించి 15254 మెగావాట్ల మేర పీక్ డిమాండ్ నమోదైంది. ఈ వేసవి కాలంలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 16 వేల మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేశారు.

మొత్తం విద్యుత్ వినియోగంలో వ్యవసాయ రంగానికి 37 శాతం వినియోగిస్తుండగా, మిగిలింది పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య, గృహోపయోగ రంగాలకు వాడుతున్నారు. గత పది రోజులుగా రాష్ట్రంలో నమోదైన డిమాండ్‌ను పరిశీలిస్తే ఈ నెల 11వ తేదీన రాష్ట్రంలో 14409 మెగావాట్ల (288.389 మిలియన్ యూనిట్లు) విద్యుత్ వినియోగం జరగ్గా, 12వ తేదీన 14200 మెగావాట్లు (289.733 మిలియన్ యూనిట్లు), 13వ తేదీన 14597 మెగావాట్లు (292.622 మిలియన్ యూనిట్లు) విద్యుత్ వినియోగం నమోదైంది. 14వ తేదీన 15254 మెగావాట్లు (297.89 మిలియన్ యూనిట్లు), 15వ తేదీన 15148 మెగావాట్లు (294.758 మిలియన్ యూనిట్లు), 16వ తేదీన 14475 మెగావాట్లు (272.356 మిలియన్ యూనిట్లు), 17వ తేదీన 11464 మెగావాట్లు (219.857 మిలియన్ యూనిట్లు), 18వ తేదీన 12043 మెగావాట్లు (222.509 మిలియన్ యూనిట్లు), 19వ తేదీన 9468 మెగావాట్లు (186.027 మిలియన్ యూనిట్లు) మేర విద్యుత్ వినియోగం రికార్డయింది.

సిఎంఆర్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం

- సేకరణకు ఎఫ్‌సిఐ సంపూర్ణ సహకారం అందించాలి
- యాసంగి ధాన్యం సేకరణలో భారత్‌లో నం.1 తెలంగాణ
- సివిల్ సప్లై ఐవిఆర్ఎస్ నెంబరు. 79975 12345 ప్రారంభం
- యాసంగి కార్యాచరణ ప్రణాళికపై మంత్రి గంగుల కమలాకర్ ఉన్నతస్థాయి సమీక్ష

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ దార్శనికతతో దేశానికి అన్నపూర్ణగా తెలంగాణను మలిచి రాష్ట్ర ఏర్పాటు నుండి ఇప్పటి వరకు రైతాంగానికి 1.21 కోట్ల ధాన్యం సేకరణ ద్వారా అందజేసినట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. యాసంగి ధాన్యం సేకరణలో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నామన్నారు. సోమవారం అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, ఎఫ్‌సిఐ ఉన్నతాధికారులు, కంట్రైనర్ కార్పొరేషన్ ఇడి, పౌర సరఫరాల డిసిఎస్‌ఓలు, డిఎంలతో ఎంసిహెచ్ఆర్‌డిలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సిఎం కెసిఆర్ కృషి, రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్, ఎమ్మెస్పీతో ధాన్యం సేకరణ తదితర రైతు అనుకూల విధానాలతో దేశంలోనే యాసంగి ధాన్యం సేకరణలో మొదటి స్థాయిలో నిలిచామన్నారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రాబోయే యాసంగి ధాన్యం సేకరణకు సమాయత్తం అవ్వాలని అధికారులకు సూచించారు. కరోనా వంటి సంక్షోభంలోనూ 92లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు కృషి చేసిన అధికారులను అభినందిస్తూనే అలసత్వం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొనుగోలు కేంద్రాల గుర్తింపు, జియోట్యాగింగ్, రవాణా, మిల్లర్ల అనుసంధాం, గన్నీలు, ప్యాడీక్లీనర్లు, మాయిశ్చర్ మిషన్లు, టార్పాలిన్లు తదితర అన్ని వనరులను సంపూర్ణంగా సిద్ధం చేసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

ఎఫ్‌సిఐ ఉన్నతాధికారులతో సిఎంఆర్ అందించడానికి సంపూర్ణంగా సిద్ధంగా ఉన్నామని తెలిపిన మంత్రి, గోడౌన్ స్పేషితోపాటు ర్యాక్ మూమెంట్, మిల్లు ట్యాగింగ్ రీసివింగ్ గోడౌన్స్‌లో యాక్సెప్టెనీ మిషన్లను పెంచడం, హమాలీల కొరత లేకుండా చూడటం వంటి చర్యల్ని తీసుకుని ప్రతిరోజు అత్యధికంగా ఎసీకేలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమయం తక్కువ ఉన్నందున సమస్య పరిష్కారం కాకపోతే స్థానిక ఎఫ్‌సిఐ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని సిఎంఆర్ గడువు పెంచాలన్నారు. అదేవిధంగా అకాల వర్షాలకు అనుగుణంగా కొనుగోలు ఏర్పాట్లు చేసేలా సమగ్ర యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాని, దీన్ని సిఎం కెసిఆర్ ఆమోదానికి పంపుతామన్నారు.

పౌర సరఫరాల శాఖకు సంబంధించిన సేవలను పౌరులకు మరింత చేరువ చేసేందుకు ఐవిఆర్ఎస్ నెంబరు 79975 12345ని మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. వీటి ద్వారా కొత్త ఎస్ఎస్‌సి కార్డుల సమస్యలు, పోర్టబులిటీకి వీలుకలుగుతుందన్నారు. ఈ అప్లికేషన్ రూపకల్పనలో కృషి చేసిన ఎన్ఐసి ఉద్యోగులను అభినందించి మెరిట్ సర్టిఫికెట్లను అందించారు. ఈ సమావేశంలో మంత్రి గంగులతోపాటు సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, కమిషనర్ అనిల్‌కుమార్, ఎఫ్‌సిఐ డిజిఎం కిరణ్‌కుమార్, కంక్వేర్, శేషగిరరావుతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బిజెపి ప్రభుత్వ హయాంలో కుప్పకూలిన వ్యవసాయం

కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: బిజెపి ప్రభుత్వ హయాంలో వ్యవసాయం కుప్పకూలిందని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి మండిపడ్డారు. సోమ వారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతులకు భరోసా ఇచ్చేందుకు 12 హామీలను రాయ్‌పూర్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ప్రకటించిందన్నారు ఎమ్మెస్పీపై ఇంత వరకు బిజెపి ప్రభుత్వం భరోసా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోరి వచ్చిన తరువాత ఎమ్మెస్పీ ఇస్తామని హామి ఇచ్చిందన్నారు. ఫసల్ భీమా యోజన నిరుపయోగంగా మారిందన్నారు. కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామిలు ప్రతి గ్రామానికి తీసుకుని వెళ్తామన్నారు. అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టాన్ని వ్యవసాయ, రెవెన్యూ శాఖలు కలిసి అంచనా వేయాలన్నారు. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. దాదాపు రూ.1200-1300కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. వ్యవసాయశాఖ మంత్రిపై తమకు నమ్మకం లేదన్నారు. గతంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలో అకాల వర్షాలు పడిన ప్రాంతాన్ని వ్యవసాయ శాఖ మంత్రి పరిశీలించినా రూపాయి ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో పంట నష్టపరిహారం గత తొమ్మిది సంవత్సరాలలలో ఎప్పుడు ఇవ్వలేదన్నారు. ఎన్నికలు దగ్గరలో ఉన్నాయని బిఆర్ఎస్ నేతలు ఊళ్లలో తిరుగుతున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ ఎత్తేసారన్నారు. రైతు రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతుల ఇళ్లను బ్యాంకు అధికారులు జప్తు చేస్తున్నారన్నారు.

మెటారైజియమ్ పురుగుమందుపై బ్యాన్

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: మెస్సర్స్ టి స్టేన్స్ అండ్ కంపెనీ లిమిటెడ్‌చే ఉత్పత్తి చేయబడన మెటారైజియమ్ అనెస్లోప్లియె అనే క్రిమి సంహారక పురుగు మందును బ్యాన్ చేసినట్లు తెలంగాణ వ్యవసాయ శాఖ వెల్లడించింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో బ్యాచ్ నెంబరు బిఎం08కు సంబంధించి మెటారైజియమ్ అనెస్లోప్లియె అనే పురుగు మందును హైదరాబాద్ మలక్‌పేట్‌లోని జీవరసాయన పురుగు మందుల పరీక్షా కేంద్రంలో నాసిరకంగా తేలిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ బ్యాచ్ నెంబరు కలిగిన టి స్టేన్స్ అండ్ కంపెనీ లిమిటెడ్‌చే ఉత్పత్తి చేయబడని మెటారైజియమ్ అనెస్లోప్లియె అనే పురుగు మందును అమ్మడం, నిల్వ చేయడాన్ని నిలిపివేయడం జరిగిందని, దీన్ని రైతులు గమనించాలని తెలిపింది.

ఢిల్లీ మద్యం కుంభకోణం..

రామచంద్రపిళ్లైకి రిమాండు

సిసోడియా బెయిల్ పిటిషన్‌పై నేడు విచారణ

వైఎస్ఆర్‌సీ ఎంపి మాగుంటకు ఇడి తాఖీదులు

నేడు విచారణకు రావాలని ఆదేశం

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీలో ఉన్న హైదరాబాద్ వాసి అరుణ్ రామచంద్ర పిళ్లైని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు రెండు వారాల రిమాండు విధిం చింది. పిళ్లై కస్టడీ సోమవారంతో ముగియడంతో మధ్యాహ్నాం రెండు గంటల సమయంలో ఇడి అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచి జుడిషియల్ కస్టడీకి తరలించాలని న్యాయమూర్తిని కోరారు. ఈడీ వినతిని పరిశీలించిన న్యాయమూర్తి పిళ్లైని రెండు వారాల రిమాండుకు తరలిస్తూ ఆదేశాలు ఇచ్చారు. దీని తరువాత ఈడీ అధికారులు పిళ్లైని తీహార్ జైలుకు తర లించారు.

కాగా ఇదే కేసులో తీహార్ జైల్లో రిమాండులో వున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు రౌస్ అవెన్యూ కోర్టు సోమవారం నాడు మరో రెం డు వారాల రిమాండు పొడిగించింది. సిసోడియా రిమాండు సోమవారంతో ముగియడంతో ఈడీ అధికారులు ఆయన రిమాండును పొడిగించాలని కోర్టును కోరగా న్యా యమూర్తి సానుకూలంగా స్పందించారు.

కాగా సిసోడియా దాఖలు చేసిన బెయిలు పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టులో మంగళవారం విచారణ జరగనుంది. మరోవైపు ఇదే కేసుకు సంబంధించి ఈడీ అధికారులు ఎపి వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఈడీ అధికారులు సోమవారం నాడు తాఖీదులు జారీచేశారు. మంగళవా రం నాడు విచారణకు రావాలని అందులో ఆదేశించారు.

వాస్తవానికి శనివారం నాడు మాగుంట విచారణకు హాజరు కావాల్సి వుండగా ఆయన రాలేదు. దీంతో ఈడీ అధికారులు సోమవారం నాడు మాగుంటకు మళ్లీ నోటీసులు ఇచ్చారు.

తెలంగాణ ప్రభుత్వం
R & B శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్
నిట్ నం.33/SE/(R&B) 01, 02/KNR/22-23, తేది: 13.03.2023, పనుల సంఖ్య (02) మొత్తం ECV: 36.00 లక్షలు. బిడ్ దాఖలు ప్రారంభం: 18.03.2023. బిడ్ దాఖలు ముగింపు: 25.03.2023. కమర్షియల్ స్టేజ్: 25.03.2023 సా.4.00 గం. తదుపరి వివరాలు www.tender.telangana.gov.in వద్ద.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B) సర్కిల్, కరీంనగర్
DIPR.No.3881-DP/CL/Advt/1/2022-23, తేది: 20.03.2023

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD
OA NO 633 OF 2022.
Between:
UNION BANK OF INDIA (GACHIBOWLI BRANCH) ...APPLICANTS
AND
PABBA LAXMAN ....DEFENDANTS
To,
1. PABBA LAXMAN, S/o ShriNagaiah, 2-3-59/49, Flat No; 512, Srinidhi apartments Boya wada, Kaman Road, KARIMNAGAR 505001
2. SMT KOMMA HARIPRITHA W/o not know to Applicant, House No: 1-1-286/4, Bapu Nagar, Chikkadpally, HYDERABAD. 500 020
Please take the summons in the above O.A. No.633 of 2022 filed by the applicant for recovery of money of RS. 34,72,054.00 ps against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 27/04/2023.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief rayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 27/04/2023 at 10.30 a.m. at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Tate Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 20day of March- 2023.
(By order of the Court)
Signature of the Officer Authorised to issue Summons

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము- చెన్నూర్, జిల్లా:: మంచిర్యాల
ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
CTN No.E1/828/MCC/2022-23 తేదీ: 18.03.2023
చెన్నూర్ మున్సిపాలిటీ నందు ఈ ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు నెం.E1/828/MCC/2022-23 తేదీ: 18.03.2023 ప్రకారం రూ.10.50 లక్షల పట్టణ ప్రగతి నిధులతో చెన్నూర్ పురపాలక సంఘమునకై 45 హెచ్‌పి ఇంజన్ కెపాసిటీ ట్రాక్టర్ మరియు 5000 లీ. కెపాసిటీ వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేయుటకుగాను అర్హత గల గుర్తింపు పొందిన డీలర్ల నుండి టెండర్లు కోరబడుచున్నవి. టెండరు తేదీల వివరములు :- డౌన్‌లోడు ప్రారంభం : 18.03.2023 సా.5.00గం. డౌన్‌లోడు ముగింపు : 27.03.2023 సా.11.00గం. తదుపరి వివరములకు సంబంధిత అధికారి మున్సిపల్ ఇంజనీర్, చెన్నూర్ మున్సిపాలిటీ గారిని సంప్రదింపు ఫోన్ నెం. 9121151763, లేదా www.tender.telangana.gov.in సైట్ నందు చూడవచ్చును లేదా కార్యాలయ పని వేళలలో కార్యాలయము నందు గల సెక్షన్ అధికారిని సంప్రదించగలరు.
DIPR.No.13481-PP/CL/Advt/1/2022-23 తేదీ: 20.03.2023 సం/-. కమిషనర్, చెన్నూర్ మున్సిపాలిటీ.

అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

సిఎం కెసిఆర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ లేఖ

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: రాష్ట్రంలో గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రైతాంగం తీవ్రంగా దెబ్బతిన్నదని, దాదాపు 13 జిల్లాలో ఐదు లక్షల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగిందని, ఈ నేపథ్యంలో రై తులను ఆదు కోవాలని సి ఎం కెసి ఆర్‌ను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. యాసంగిలో 73లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయన్నారు. వీటిలో 55లక్షల ఎకరాల్లో, 6.5 లక్షల ఎకరాల్లో మక్క, 3.65 లక్షల ఎకరాల్లో శనగ, 2.5 లక్షల ఎకరాల్లో పల్లి సాగు జరిగిందని, అ అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇకమిర్చి,మామిడి రైతుల కష్టాలు చెప్పలనవి కాదన్నారు. 40వేల ఎకరాల్లో మామిడి పంట దెబ్బతిన్నదన్నారు. మామిడి పంట నిర్వహణలో 65 శాతం మంది కౌలు రైతులే, వేలాది ఎకరాల్లో మిర్చి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పంటనష్టం తేల్చే విషయంలో రాష్ట్రంలో ప్రభుత్వ చర్యలు చాలా ఉదాసీనంగా ఉన్నాయని, మంత్రులు బృందం కేవలం వికారాబాద్‌లలోనే పర్యటించడంరైతుల పట్ల మీ ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు ప్రభుత్వం యంత్రాంగం వెంటనే చర్యలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా పథకాన్ని రాష్ట్రానికి వర్తింపచేస్తే రైతులకు వెంటనే పరిహారం అందించే వీలుండేందన్నారు.కేంద్రానికి పేరుస్తుందనే సాకుతో ఈ పథకాన్ని రాష్ట్రానికి వర్తింపచేయకపోవడం వల్ల తెలంగాణ రైతాంగానికి తీరని నష్టం చేశారన్నారు. ప్రత్యామ్యాయ పంటల భీమా పథకాన్ని తీసుకువస్తామన్న మీ హామి గత నాలుగేళ్లుగా అటకెక్కింది. మీ నిర్లక్ష్యం వల్ల ఏళ్ల తరబడి రైతులు నష్టపోతూనే ఉన్నారని లేఖలో పేర్కొన్నారు.

సిట్ విచారణకు భయపడే ప్రసక్తే లేదు

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి..

మీరు సిద్ధమైతే ఆధారాలు సమర్పించేందుకు సిద్ధం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ కేసులో సిట్ నోటీసులు జారీ పేరుతో ప్రతిపక్ష పార్టీల నేతల నోరు నొక్కేసే కుట్రలు ముఖ్యమంత్రి కెసిఆర్ తెరదీశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సం జయ్‌కుమార్ అన్నా రు. కుట్రకు కారకు లైన వారిని వదిలేసి ప్రతిపక్షాలకు నోటీ సులు ఇవ్వ డం సిగ్గుచేటు అన్నా రు. సిట్ నోటీసు లకు, విచార ణకు భయపడే ప్రసక్తే లేదన్నారు.

నోటీ సుల పేరుతో ప్రతిపక్షాలను దాడులు, నిషేది పేరుతో ప్రశ్నించే మీడియా సంస్థల గొంతును అణచివేసే కుట్ర జరుగుతుందన్నారు. ఇదే పంథాతో రెచ్చిపోయిన హిట్లర్, ఇందిరాగాంధీ వంటి నియంతలనే మట్టికరిపించిన చరిత్ర ప్రజలకు ఉందన్నారు. కెసిఆర్ సర్కార్‌కు సైతం అదే గతి పడతనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆధారాలు సమర్పించాలని కోరేం దుకు సిట్ నోటీసులు జారీ చేసినట్లు చెబుతున్నారు. అదే నిజమైతే సిట్‌కు నిబద్ధత ఉంటే పేపర్ లీకేజీ కుట్ర వెనుక బండి సంయ్ పాత్ర ఉన్నట్లు కెసిఆర్ కొడుకు నాపై ఆరోఎ ణలు చేశార న్నారు. ఆ ఆరోపణలకు సంబం ధించి ఆధారాలు సమర్పించాలని కెసిఆర్ కొడుకుకు నోటీసులు జారీ చేసే దమ్ము సిట్ ఉందా? ఆయనను పిల

వార్త

ఉన్నతమైన వ్యక్తి ప్రసంగాలలో
నిరాడంబరంగా ఉన్నప్పటికీ,
కార్యాచరణలో దానిని అధిగమిస్తాడు.
-కన్ఫూషియస్

అకాల వర్షాలతో అతలాకుతలం

మారుతున్న ఎండలతో అల్లాడుతూ, గుక్కెడు మంచినీటి కోసం ఎదురు చూస్తూ, ఎండవేడిమిని తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న ఈ పరిస్థితుల్లో ఒక్కసారి అకాల వర్షాలు అతలాకుతలంచేస్తున్నాయి. పిడుగుల శబ్దాలకు ప్రజలు గడగడ లాడిపోతున్నారు. గత మూడు,నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు, ఈదురుగాలులు, పడుతున్న పిడుగులతో ఇప్పటికే అరడజన్ మందికిపైగా మరణించారు. దేశ వ్యాప్తంగా యేటా వందలాది మంది ఈ పిడుగుల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో ఈ పిడుగులు జనావాసాలకు దూరంగా ఎక్కడో అడవుల్లో, మైదానా ప్రాంతాల్లో పడేవి.ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నగరాల్లో కూడా పడుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు, ఈదురు గాలులు, వడగండ్ల వానలతో యాసంగి పంటకు భారీనష్టంవాటిల్లింది. అన్నదాతలకు తీరని విషాదాన్ని మిగిల్చాయి.ముఖ్యంగా మరో నెలలో మామిడిపండ్లు చేతికి వస్తాయనుకున్న తరుణంలో ఈ మూడు రోజుల వర్షాలతో పిందె, కాయ రాలిపోయాయి. కాయలు దెబ్బతినడంతోపాటు చెట్ల కొమ్మలు విరిగాయి. మరికొన్ని చెట్లు కూడా నేలకొరిగినట్లు వార్తలు అందుతున్నాయి. తెలంగాణలో దాదాపు యాభైవేల ఎకరాల మామిడిపంట దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనాలను బట్టి తెలుస్తున్నది. వేలాది ఎకరాల్లోని వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి లాంటి పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఇలాంటిఉపద్రవాలు సంభవించినప్పుడు వ్యవసాయరంగానికి అపార నష్టం జరుగుతుంది. ఎందుకో ఏమోకానీ రైతు పచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పిచ్చిబట్టి పంతంబూని, ప్రకృతి దెబ్బమీద దెబ్బకొడుతున్నట్లుగా ఉంది. మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోననిపిస్తున్నది. రుతువులను బట్టి కాలాలు, వాటికి అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని రైతులు విధివిధానాలు రూపొందించుకుంటారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న ప్రణాళికలు, పథకాలు వీటికి తగినట్టుగానే రూపకల్పన చేస్తారు.రైతులు అనుభవాలను బట్టి ఏయే పంటలు ఎప్పుడెప్పుడు వేయాలి?ముందే ప్రణాళికలను వేసుకుంటారు. ఈ ప్రణాళికలన్నీ ఆయా రుతువులను బట్టి రూపొందించుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుల జీవనవిధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంది. ఇక సుడిగుండాలు, వాయుగుండాలు, తుఫానులు ఏర్పడడం కొత్తకాదు. వాటివల్ల వర్షాలు కురవడం, జనజీవనాన్ని అతలాకుతలం చేయడం వంటివిరైతులకు కూడా కొత్తకాదు. కానీ ఇదంతా ఖరీఫ్‌సీజన్‌లో జరుగుతుండడం సర్వసాధారణం. అలాగే రబీ సీజన్‌కు సంబంధించి వేసవిచివరిలో రోహిణికార్తె వెనకో,ముందు వడగండ్లవానలు,గాలిదుమారాలు రావడం,పంటలకు నష్టం జరగడం విన్నాంకన్నాం. అందుకే పంటలను మే రెండోవారానికి ఇంటికి చేర్చుకునే విధంగా రైతులు ప్రణాళికలు తయారు చేసుకుంటారు.ఇటు వ్యవసాయశాఖ కానీ, అటు నీటిపారుదల శాఖ కానీ అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తారు. కానీ ఇప్పుడు కొన్ని రాష్ట్రాల్లో జనవరి నుండే అకాల వర్షాలు దాడిచేస్తున్నాయి.ఇప్పుడు తెలుగు రాష్ట్రాలపై మార్చిమూడోవారంలో వరుణదేవుడు విరుచుకుపడుతున్నాడు.వర్షాల రాకపోకల గూర్చి ఖచ్చితమైన అంచనా వేయలేని వాతావరణ పరిశోధన శాఖ ఈ అకాల వర్షాల గురించి అప్పుడప్పుడు హెచ్చరిస్తున్నా పంటలన్నీ పొలాల్లోనే ఉండడంతో ఏమీచేయలేని నిస్సహాయక స్థితిలో రైతులున్నారు. ఫలితంగా ఆకస్మికంగా వస్తున్న ఈవర్షాలతో రైతులు కుదేలైపోతున్నారు. ఊహించని విధంగా విరుచుకుపడిన ప్రస్తుత వర్షాలతో జరిగిన బీభత్సంలో నష్టం అంతాఇంతాకాదు. వ్యయప్రయాసాలకు ఓర్చి మరెన్నో ఆటుపోట్లు ఎదుర్కొని చేతికి అందాల్సిన పంటలు నీటిపాలు కావడంతో రైతులకు దిక్కుతోచడంలేదు. ముఖ్యంగా మామిడిరైతుల పరిస్థితి దారుణంగా ఉంది. యేడాది అంతాకష్టపడితే ఒకేపంట వస్తున్నది. ఎందుకోఏమోకానీ ఈసారి మామిడికి ఆది నుంచి దెబ్బ తగులుతూనే ఉంది.మిరప పంటకు వచ్చిన తామరపురుగు మామిడికి కూడా తాకింది.పూతదశలోనే అరవై, డైబ్బె శాతం పైగా పూతరాలిపోయింది. ఇప్పుడు పడుతున్న వర్షాలు మామిడి రైతులను కోలుకోకుండా చేస్తున్నాయి. మనదేశంలో ఎక్కడలేని విధంగా దాదాపు 1500 రకాలకుపైగా మామిడితోటలు సాగవుతున్నాయి. ప్రపంచంలో మామిడి ఉత్పత్తిలో భారతదేశం ప్రథమస్థానంలో ఉంది. భారత్‌లో తెలుగు రాష్ట్రాలతోసహా ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉన్నాయి. మొత్తం పండే పంటల్లో ఇరవైశాతంపైగా ఈ మూడు రాష్ట్రాల నుండే దిగుబడులు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మామిడి దేశవ్యాప్తంగా ప్రత్యేక మైన గుర్తింపుఉంది. గత రెండుమూడేళ్లుగా కరోనా ప్రభావంతో లాక్‌డౌన్‌ప్రకటించడం లాంటి చర్యలతో దిగుబడులు బాగానే వచ్చినా అమ్ముకోలేక రోడ్లపై పారబోయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ యేడాది రెట్టింపుఉత్సాహంతో పెట్టుబడిపెట్టి సిద్ధం చేస్తే ఒకపక్క చీడపీడలు, మరోపక్క ఈ అకాల వర్షాలు కోలుకోకుండా చేస్తున్నాయి. మామిడి రైతులకు బీమాసౌకర్యం కూడా అంతంత మాత్రంగానే ఉంది. మామిడి రైతులే కాదు మిగిలినపంటల రైతుల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. అకాల వర్షాలతో పంటలను కోల్పోయిన అన్నదాతలను ఆదుకోవాల్సిన తరుణమిది.

వీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం!

నిరుద్యోగులకు భరోసా ఇచ్చేట్లు ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుండా నిర్లక్ష్యం చేసింది. ఇప్పుడు టిఎస్‌పిఎస్సీ పై నిరుద్యోగులు,విద్యార్థులు నమ్మకం కోల్పోయారు. తక్షణమే ప్రభుత్వం దీనిపై సమగ్రమైన విచారణ జరిపించాలి. సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపి ఎవరిహస్తం ఉన్నా పారదర్శకంగా విచారణ జరిపి శిక్షించాలి. తెలంగాణలో విద్యార్థులు గందరగోళ పడకుండా తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి. ప్రభుత్వ ఉద్యోగులు సెలవులు పెట్టి ప్రిపేర్ అయిన వారికి సెలవులతో కూడిన వేతనం ఇవ్వాలి. ప్రస్తుతం ఉన్న కమిషన్‌ను రాజీనామా చేయించి కొత్త వారిని నియమించాలి. అప్పుడే విద్యార్థులలో నమ్మకం కలుగుతుంది.

టి.నాగరాజు

కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు సాధించి, తమ కలలను సాకారం చేసుకోవాలనుకున్న నిరుద్యోగుల ఆశలు ఆవిరైపోయాయి. నాడు స్వరాష్ట్ర సాధన కోసం అగ్రభాగాన ఉండి పోరాడిన నిరుద్యోగులు, విద్యార్థులు నేడు సాధించిన తెలంగాణ రాష్ట్రంలో కూడా పోరాడుతున్నారు. తెలంగాణ సాకారమైతే మా నీళ్లు మాకే, మా నిధులు మాకే, మా నియామకాలు మాకే అంటూ కేంద్రంతో ఆత్మహత్యల యుద్ధం చేసిన యువత నేడు ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేస్తారో లేదో అనే ఆందోళనలో ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఎజెండాలో నియామకాలు అనే నినాదాన్ని ప్రధాన ఎజెండాగా చర్చ జరిగేలా చేసింది విద్యార్థులే. ఎంతలా అంటే ఉమ్మడి రాష్ట్రంలో నాటి కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వం గ్రూప్స్ నోటిఫికేషన్ విడుదల చేస్తే మా తెలంగాణ వచ్చినంకా రాసి మా రాష్ట్రంలో మేమే ఉద్యోగాలు చేస్తామని వాటిని బహిష్కరించేంతగా విద్యార్థులు నియామకాలను ఉద్యమ ఎజెండా చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించినాక ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న విద్యార్థులకు స్వరాష్ట్రంలో కనీసం ఉద్యోగాలు ఎలా భర్తీ చేయాలో ప్రణాళికలు లేకుండా తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ పనిచేసింది. జాబ్ క్యాలెండర్ లేదు. గ్రూప్స్ స్థాయి పోస్టుల భర్తీ లేదు. ఘంటా చక్రపాణి ఛైర్మన్‌గా ఉన్న సమయంలో జరిగిన గ్రూప్-2 కూడా అనేక వివాదాల నడుమ కోర్టు మెట్టు ఎక్కింది. గత ఎనిమిదేళ్ల నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు 165 ఇస్తే టిఎస్‌పిఎస్సీ ద్వారా 145 నోటిఫికేషన్లు ఇచ్చారు. వాటిలో 109 డైరెక్ట్ రిక్రూట్‌మెంట్స్, 46 డిపార్ట్‌మెంటల్ రిక్రూట్‌మెంట్స్ నోటిఫికేషన్లు. వీటిలో భర్తీ చేసింది కేవలం సుమారుగా 79వేల పోస్టులు మాత్రమే. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు ఒక్క గ్రూప్-1 నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదు. చేసిన ఒక్క నోటిఫికేషన్ కూడా పేపర్ లీకేజీల పేరుతో రద్దయింది. మనతోపాటు విడిపోయిన ఆంధ్ర రాష్ట్రంలో రెండుసార్లు గ్రూప్స్ పరీక్షలు నిర్వహిస్తే మనరాష్ట్రంలో ఒక్కటి నిర్వహించలేదు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి సర్వీస్ కమిషన్‌ని దేశంలో ఎక్కడలేని విధంగా తీర్చిదిద్దుతామనీ, యూపిఎస్‌సి మాదిరి క్యాలెండర్ ఇయర్ అమలు చేస్తామని పలికిన ప్రగల్భాలు నీటి మూటలే అయ్యాయి. కనీసం ఒక్క పరీక్ష కూడా సరిగ్గా నిర్వహించలేని స్థితిలో సర్వీస్ కమిషన్ ఉంది. అసెంబ్లీ సాక్షాత్తూ ముఖ్యమంత్రి శుభవార్త చెబుతున్న అని చేసిన ప్రకటన కూడా నెరవేర్చకుండానే రద్దయిపోయాయి. ఇలాంటి స్థితి తెలంగాణలో కొనసాగుతుంది. పరీక్షల నిర్వహణలో అతి ముఖ్యమైనది పేపర్ల తయారీ, ప్రింటింగ్, భద్రపర్చడం సాధారణంగా పాఠశాల స్థాయిలో జరిగే పరీక్షలు, ఎంట్రన్స్ పరీక్షలకే అత్యంత పకడ్బందీగా పరీక్షల నిర్వహణ ఉంటుంది. కానీ రాష్ట్రస్థాయిలో అత్యంత ముఖ్యమైన పరీక్ష నిర్వహణలో చాలా నిర్లక్ష్యంగా కమిషన్ ఛైర్మన్ ఉన్నారు. ఎవరికి తెలియపర్చకూడని కాన్ఫిడెన్షియల్ విభాగం పనులు సాధారణ సెక్షన్ ఆఫీసర్‌గా బాధ్యతలు చూసే వ్యక్తికి పేపర్లు యేపోల్టర్‌లో ఉంటాయో కూడా తెలిసి దొంగలించేత నిర్లక్ష్యంతో కమిషన్ ఉందంటే వారికి ఈ రాష్ట్ర నిరుద్యోగుల పట్ల, ఉద్యోగాల భర్తీపట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు. పరీక్ష ఆన్‌లైన్ కాకుండా భౌతికంగా జరిగితే కమిషన్ ఛైర్మన్‌కు పేపర్ ఇతర రాష్ట్రాల నుండి ఎంచుకునే పేపర్ సెట్టర్స్ 3 పేపర్లను సీల్డ్ కవర్‌లో పంపితే వాటిలో రెండింటిని కమిషన్ ఛైర్మన్ పేపర్ చూడకుండా ఎంచుకొని కేంద్ర ప్రభుత్వ ఆథరైజ్డ్ ప్రింటింగ్ కేంద్రాలకు పంపి అక్కడ పేపర్ ఓపెన్‌చేసి పరీక్ష ముందు డైరెక్ట్‌గా జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు పేపర్ పంపాలి. అదే కంప్యూటర్ టెస్టు అయితే ఇతర రాష్ట్ర పేపర్ సెట్టర్స్‌ను ప్రత్యేక అధికారిగా నియమించుకొని ఛైర్మన్ తన ఆధీనంలో ఉంటే

ల్యాప్‌టాప్ లేదా కంప్యూటర్లోకి పాస్‌వర్డ్ పెట్టుకుని తన దగ్గరే భద్రంగా ఉంచుకొని పరీక్ష రోజు మాత్రమే ఓపెన్ చేయాలి. ఇన్ని పద్ధతులు పాటించాల్సిన దగ్గర తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పనిచేస్తున్న చిన్నస్థాయి ఉద్యోగికి ఎలా పాస్‌వర్డ్ తెలిసింది. అతను కంప్యూటర్‌లో నుండి పేపర్ ఎత్తుకెళ్లినా గమనించలేని స్థితిలో కమిషన్ ఉందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇదేకాదు. ఎంసెట్ లాంటి పేపర్లను సెట్ చేసేవారి కుటుంబ సభ్యులు ఎవరైనా ఎంసెట్ రాస్తుంటేనే వారిని పేపర్ తయారీకి అనుమతి ఇవ్వరు. కానీ తెలంగాణ పబ్లిక్ సర్వీసులో పనిచేస్తున్న ఉద్యోగి పరీక్ష రాయడానికి ఎవరు అనుమతి ఇచ్చారు. ఇస్తేనో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఎవరు ఇచ్చారు. కోచింగ్ కోసం ఎన్ని నెలలు సెలవు పెట్టాడు. ఎక్కడ కోచింగ్ తీసుకున్నాడు.ఆయా వివరాలు చెప్పరు. అసలు ప్రవీణ్ అనే వ్యక్తి సెలవులు పెట్టకుండా, కోచింగ్ తీసుకోకుండా డ్యూటీ చేస్తూనే 103 మార్కులు ఎలా సాధించాడు. అసలు కమిషన్ ఎందుకు ఎవరికి ఎన్ని మార్కులు వచ్చాయే తెలుపలేదు. ఎందుకు కేవలం రిజిస్ట్రేషన్ నెంబర్‌తోనే క్వాలిపై ఆర్ నాట్ క్వాలిపై అని ప్రకటించారు అనే ప్రశ్నలకు సమాధానాలు లేవు. గ్రూప్-1 పేపర్ లీక్ కాకపోతే హ్యాకింగ్ చేసిన రాజశేఖర్ విదేశాల్లో ఉన్న తన బంధువులను పిలిపించి ఎలా పరీక్ష రాయించాడు. రాసిన వాళ్లు ఎలా క్వాలిపై అయ్యారు. ఇక్కడ గత ఐదు నుండి పది సంవత్సరాలు చదివిన వారు కానీ క్వాలిపై వీరెలాఅవుతారు. దీనిపై మంత్రి స్పందించలేదు. ప్రభుత్వం స్పందించదు. ఎవరు వీరికి సమాధానం చెబుతారు. కనీసం ఈఅంశాలపై స్పందనలేదు.ఇది మాకు సంబంధం లేదు అనే ధోరణిలో ఉన్నారు.నేడు తెలంగాణలో ఉన్న పబ్లిక్‌సర్వీస్ కమిషన్ కాస్త పర్సనల్ సర్వీస్ కమిషన్‌గా మారింది.ఉద్యోగాలు భర్తీచేస్తాం అని ప్రకటించిన ప్రభుత్వం అసలు ఉద్యోగాలు భర్తీ చేసే కమిషన్‌లో ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు.టిఎస్‌పిఎస్సీలో 450శాంక్షన్డ్ పోస్టులు ఉండే దగ్గర కేవలం 125 పోస్టులు ఉన్నాయి. అందులో 82 మంది రెగ్యులర్ ఉద్యోగులు. 20 మంది మాత్రమే ఆఫీసర్ స్థాయి ఉద్యోగులు ఉన్నారు.ఈ సంవత్సరం ప్రభుత్వం తెలంగాణ వచ్చినంకనే మొదటిసారి 23వేల ఉద్యోగాలకు భారీ నోటిఫికేషన్లు ఇచ్చింది. ఇక్కడ ఉన్న ఉద్యోగులు న్యాయం,ఇతర పనులు చూసుకోవడానికి సమయం సరిపోతుంటే పరీక్షలు పారదర్శకంగా జరగడానికి అవకాశం ఎలా ఉంటుంది. ఇక్కడ ఉద్యోగులు లేకుండా ఎలా భర్తీ చేసే ప్రక్రియ అమలు అవుతుంది. దేశంలోనే నెం.1 సర్వీస్ కమిషన్ అయితే మరీ దీనిపై దృష్టి ఏది? వీటి గురించి ఏనాడూ మాట్లాడరు. ఎవరు స్పందించరు. కిందిస్థాయి ఉద్యోగులే పైస్థాయి అధికారిపనిచేస్తుంటే అనేకతప్పులు దొర్లుతున్నాప్రభుత్వం పట్టించుకునే స్థితిలో లేదు. తెలంగాణ రాష్ట్రంలో పేపర్ లీకేజీల సంఘటనలు ఇది మొదటిది కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి టిఎస్‌పిఎస్సీ వివాదాలు ఎదుర్కొంటుంది. 2015లో సింగరేణి 450 జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్-2 పోస్టుల భర్తీలో గందరగోళం వచ్చిందని ఆరోపణలు వచ్చాయి. పైరవీలు చేసిన వారికి పోస్టులు వచ్చాయని, ఆఫీసర్లు లీడర్లు కుమ్మక్కై 10 లక్షలకు పోస్టు అమ్మారని ప్రచారం జరిగింది. గత యేడాది నిర్వహించిన సింగరేణి ఉద్యోగాలలో సైతం ఇదే వాదనలు ఉన్నాయి. పరీక్ష జరిగిన రోజే క్వశ్చన్ పేపర్ లీకైందని ఆరోపణలున్నాయి. ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమ్స్‌లోనూ 20పైగా తప్పుడు ప్రశ్నలు ఇచ్చారని హైకోర్టును ఆశ్రయించారు. జూనియర్ లైన్‌మెన్ పరీక్ష లోనూ అవకతవకలు జరిగాయి. ఇంటర్ విద్యార్థుల రిజల్ట్ తప్పుల తడకలు జరిగిన కారణంగా 23మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇప్పుడు ఏకంగా ఏడుపేపర్లు లీక్ అయ్యాయి. లక్షలాది మంది నిరుద్యోగులు ఏళ్ల తరబడి తమ గ్రామాలను వదిలి హైదరాబాద్‌కు వచ్చి ఎన్నో ఇబ్బందులు పడుతు కోచింగ్ సెంటర్లలో కష్టపడి చదివిన చదువులు, లక్షలాది రూపాయలు ఆగం అయ్యాయి. నిరుద్యోగులకు భరోసా ఇచ్చేట్లు ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుండా నిర్లక్ష్యంచేసింది. ఇప్పుడు టిఎస్‌పిఎస్సీ పై నిరుద్యోగులు,విద్యార్థులు నమ్మకం కోల్పోయారు. తక్షణమే ప్రభుత్వం దీనిపై సమగ్రమైన విచారణ జరిపించాలి. సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపి ఎవరి హస్తం ఉన్నా పారదర్శకంగా విచారణ జరిపి శిక్షించాలి. తెలంగాణలో విద్యార్థులు గందరగోళ పడకుండా తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి. ప్రభుత్వ ఉద్యోగులు సెలవులు పెట్టి ప్రిపేర్ అయిన వారికి సెలవులతో కూడిన వేతనం ఇవ్వాలి. ప్రస్తుతం ఉన్న కమిషన్ రాజీనామా చేయించి కొత్త వారిని నియమించాలి. అప్పుడే విద్యార్థులలో నమ్మకం కలుగుతుంది. ●

కొన్నివర్గాలకే పవన్ పార్టీ పరిమితమా?



అన్నవరపు బ్రహ్మాయ్య

ఇటీవలి పట్నంలో జరిగిన జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ చేసిన ప్రసంగంలో తనకు తెలియకుండానే ఆయన కాపుల గురించి ఎక్కువగా మాట్లాడారు. పట్టణకాపులు,గ్రామ కాపులు అంటూ గాజువాక, భీమవరంలో కాపులు ఓటు వేస్తే నేను ఎందుకు ఓడిపోతాను అని ప్రశ్నించారు. ఇదే విధంగా ఆవిర్భావ సభ కంటే ముందు జనసేన పార్టీ కార్యాలయంలో కాపునేతలతో జరిగిన సమావేశంలోకూడా ఆయన మాట్లాడిన తీరు చూస్తే రాజకీయంగా ఇంకా తగినంత పరిణితి రాలేదనిపిస్తోంది. కాపు నేతల సమావేశంలో మాట్లాడుతూ కాపులలో ఐక్యత వుంటే నేనెందుకు ఓడిపోతాను అనే వ్యాఖ్యనం జనసేన అంటే కాపుల పార్టీ అనే నానుడిని ప్రజలలో నిజం చేసినట్టు అనిపిస్తుంది. అయినా రాష్ట్రంలో కమ్మ వారి పార్టీగా పేరుపడిన తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ బహిరంగంగా కమ్మనేతలతో సమావేశం నిర్వహించలేదు. అదే విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రెడ్డి సామాజికవర్గం పార్టీగా ప్రజలలో ఉంది. కానీ ఈ పార్టీ కూడా ఏనాడు ప్రత్యేకంగా రెడ్డి సామాజికవర్గ నేతలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించ లేదు. కుల సంఘాలు నిర్వహించే వనభోజనాలు, గెట్ టు గెదర్‌లకు హాజరు కావడం వేరు, నేరుగా పార్టీ నేతృత్వంలోనే కులనాయకుల సమావేశాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలలో వేరే భావం చోటు చేసుకొంటుంది. ఆవిర్భావ సభలో సుదీర్ఘంగా కొనసాగిన ప్రసంగంలో ఎంతో మంది రాజకీయ నాయకులు, సాహితీవేత్తల, మత గ్రంథాలలోని కొటేషన్లు వినియోగించడం చాలా అద్భుతంగా అనిపించినా సభలో ఎక్కువగా కాపుల ప్రస్తావన చేయడం వల్ల సభకు హాజరైన వారిలోనే కాకుండా టెలివిజన్ల ముందు కూర్చోన్న వారిలో జనసేన కాపు సామాజిక వర్గానికి చెందిన పార్టీ అనే భావన కలిగించింది. ఈ వ్యాసం చదివే వారిలో కొంతమందికి ఇది రంధ్రాన్వేషణ అనిపించవచ్చు. కానీ ప్రజానేతగా ఎదగాలనుకొనే రాజకీయవేత్త మాట్లాడే ప్రతి మాట ఖచ్చితంగా జాగ్రత్త పాటించాల్సిందే. ఆరుశాతం, ఎనిమిది శాతం కూడా లేని కులాల వారు ముఖ్యమంత్రులు అవుతుంటే కాపులు 24 శాతం ఉన్నా ఎందుకు ముఖ్యమంత్రి కావడం లేదు? అని ప్రశ్నిస్తూనే కాపులు సిఎం కావాలంటే ఎలా ఉండాలో వివరించారు. కాపులలో ఐక్యత లేకపోవడమే కదా? అంటూ కాపులు ఒక మెట్టు దిగి బిసిలతో ఒద్దికగా వ్యవహరించాలని, ఇతర కులాల వారితో మమేకం కావాలంటూ బోధ చేశారు. ఈ బోధ ఇతర బిసికులాల కంటే కాపులు ఒక మెట్టు ఎక్కువగా ఉన్నారని, కాపులు వేరు, ఇతరులు వేరు అనే భావన కలిగిస్తుంది. సాధారణంగా బిసి కులాలు, కాపు కులాల మధ్య తెలియని అంతరాలు ఉన్నాయి. ఈ విషయాన్ని గుర్తించడం గొప్పవిషయం. బిసి-కాపుల మధ్య అంతరాలను తొలగించకుండా జనసేన అధికారంలోకి రావడం అసాధ్యమే. ఈ నేపథ్యంలో మీరు ఒక మెట్టు దిగండి, కాపులు అధికారంలోకి వస్తే ఇబ్బంది అని ఇతర కులాలో ఏర్పడిన భావన తొలగించండి అంటూ చేసిన హితబోధ వ్యక్తిత్వ వికాస నిపుణుల ప్రసంగాన్ని గుర్తుచేసింది. ఈ బోధ చేయడం అవసరమే అయినా అది కేవలం కాపులు మాత్రమే హాజరయ్యే సభలలో మాట్లాడితే బాగుంటుంది. వివిధ కులాలకు చెందిన లక్షల మంది హాజరైన సభలో కేవలం కాపులు గురించిన ప్రస్తావన చేయడం ఇతర సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు తప్పుగా అర్థం చేసుకొనే అవకాశం ఏర్పడింది. రోజుకి రూ.500లు , బిరియాని, సాయంత్రం క్వార్టర్ బాటిల్ వుంటే మినహా జన సమీకరణ చేయలేని ప్రస్తుత పరిస్థితుల్లో రూపాయి కూడా ఖర్చు చేయకుండా ఎవరికివారే అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావడం గొప్ప విషయం. సభలో రాజకీయాలకే పరిమితమై అంటే ప్రధానంగా రాజకీయ పార్టీల పొత్తులు, అవినీతికి సంబంధించిన అంశాలపై మాట్లాడి వుంటే బాగుంటుంది. పార్టీల పొత్తులపై మాట్లాడిన తీరు, ప్యాకేజీ నేత అని వ్యాఖ్యానించే వారిని చెప్పుతో బుద్ధి చెబుతానడడం బాగుంది. బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రశాంతంగా, తగినంత ఆవేశంతో మాట్లాడిన తీరు బాగుంది. ఇదే సమయంలో ఆయన ఏటో చూస్తూ కాకుండా ప్రజలవైపు చూస్తూ మాట్లాడితే ఇంకా బాగుంటుంది. అయితే పార్టీ పెట్టిన కొత్తలో మాట్లాడిన తీరు కంటే పరిస్థితి చాలా మెరుగైందనుకుంటున్నారు. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

అడవి తల్లికి అండగా నిలుద్దాం

అంకం నరేష్

పచ్చని వైవిధ్యభరితమైన వృక్ష జాతులు, జీవజాలానికి అడవులు ఆలవాలం. ఉపాధి, వాణిజ్య అవకాశాల సృష్టి ద్వారా ఆర్థిక రంగానికి అడవులు ఊతం ఇస్తున్నాయి. అలాంటి సహజ వనరులను విచక్షణ లేకుండా నరకడం వల్ల మానవ మనుగడ ప్రమాదంలో పడుతున్నది. జనాభా పెరుగుదల అభివృద్ధి ప్రాజెక్టులు, పట్టణీకరణ, కార్చిచ్చులు మొదలైన కారణాల వల్ల అడవులు అంతరించిపోతున్నాయని పలు అధ్యయనాలు చాటుతున్నాయి. అటవీ వనరుల పరిరక్షణపై 2013 మార్చి 21 నుండి ప్రతి యేటా ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ అటవీ దినోత్సవం నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా సహజ వనరులను కాపాడుకోవాల్సిన అవశ్యకతపై సమితి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ దఫా అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భం 'ఆరోగ్యకరమైన ప్రజల కోసం ఆరోగ్యకరమైన అడవులు 'అనే ఇతివృత్తంపై సమితి పిలుపునిచ్చింది. అటవీ పరిరక్షణ చట్టం 1980 ప్రకారం భౌగోళిక విస్తీర్ణంలో 33 శాతం అడవులు ఉండాలి. కానీ భారత అటవీ విస్తీర్ణం 22శాతం మించక పోవడం గమనార్హం. దట్టమైన వనాలు రెండు శాతానికి మించి లేకపోవడం, పరిస్థితి తీవ్రతకు అద్దంపడుతోంది. ముంచుకొస్తున్న ముప్పును గుర్తించిన ప్రభుత్వాలు ఇప్పుడిప్పుడే కళ్లు తెరుస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలు కూడా అడవుల పరిరక్షణకు క్రియాశీలకంగా కదులుతున్నాయి. పర్యావరణ మంత్రిత్వశాఖ పరిధిలోని జాతీయ అటవీ సర్వే సంస్థ 2019-21కు సంబంధించిన అటవీ విస్తీర్ణం అంచనాలను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం గడిచిన రెండేళ్లలో దేశంలో 2261 చదరపు కిలోమీటర్ల మేర అటవీ విస్తీర్ణం పెరిగింది. 2019 అటవీ లెక్కల ప్రకారం దేశంలో 712249 చదరపు కిలో మీటర్లు ఉండగా అది 2021 నాటికి 713789 చదరపు కిలోమీటర్లు పెరిగింది. ప్రస్తుత 17వ అటవీ నివేదిక ప్రకారం దేశంలో దట్టమైన అడవులు, బహిరంగ అటవీ ప్రాంతాలు మాత్రమే పెరుగుదల చూపాయి. ఇంకోపక్క దేశంలో అత్యంత దట్టమైన అడవి ప్రాంతాలు గత ఈశాన్య రాష్ట్రాల్లో అడవుల శాతం గణనీయంగా తగ్గింది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా విడుదల చేసిన నివేదిక ప్రకారం 632 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం పెరిగింది. కానీ గడచిన

నేడు అంతర్జాతీయ అటవీ దినోత్సవం

రెండేళ్లలో 57 అభివృద్ధి కార్యక్రమాల పనుల కోసం తెలంగాణలో 3315.02 హెక్టార్లలో అటవీ భూమిని బదలాయించారు. అలాగే ప్రత్యామ్నాయ వనీకరణ నిర్వహణ ప్రణాళిక సంస్థ (కంపా) నిధులు ఖర్చు చేయడంలో చాలా రాష్ట్రాలు అలసత్వం ప్రదర్శిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో అడవులు సంరక్షించాల్సిన అటవీ శాఖ పలు సమస్యలతో సతమతమవుతోంది. సరైన బిట్, సెక్షన్, రేంజ్ అధికారులు లేక అడవుల రక్షణ అరణ్యరోదన అవుతున్నది. ఒక బీట్ పరిధిలోని ఒక బీట్ అధికారి గరిష్టంగా 70-75 చదరపు కిలోమీటర్ల వరకు పర్యవేక్షిస్తున్నారు. ఇదితలకు మించిన భారం అవుతున్నది. నిర్లక్ష్యం నిప్పువుతోంది. అడవులను దహించి వేస్తుంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం గడచిన రెండేళ్లలో దేశంలో 345989 కార్చిచ్చులు రగిలి అగ్ని ప్రమాదాలు తలెత్తాయి. అలాగే తెలంగాణ రాష్ట్రంలో గత రెండేళ్లలో 33846 అటవీ అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. ముఖ్యంగా నాగర్ కర్నూల్, కొత్త గూడెం, కొమరం భీమ్, భూపాలపల్లిజిల్లాల్లో ఎక్కువగా అడవుల్లో అగ్

అమృత్‌పాల్ కోసం కొనసాగుతున్న గాలింపు

అతని మామ, డ్రైవర్ సహా 112మంది అరెస్ట్

చండీగఢ్,మార్చి 20: ఖలిస్థాన్ సానుభూతిపరుడు, వారిస్ పంజాబ్‌దే చీఫ్ అమృత్‌పాల్‌సింగ్‌ను పట్టుకునేందుకు పంజాబ్ పోలీసులు మూడోరోజూ(సోమవారం) గాలింపు కొనసాగించారు. ఆ రాష్ట్రంలోని రహదారులపై భారీగా తనిఖీలు నిర్వహించారు. అనుమానమున్న ప్రతి వాహనాన్నీ సోదా చేశారు. అమృత్‌పాల్‌ను పరారీలో ఉన్న నేరస్థుడిగా పంజాబ్ పోలీసులు ప్రకటించిన విషయం తెలిసిందే. అమృత్‌పాల్‌ను పట్టుకునేందుకు శనివారం నుంచి పోలీసులు గాలిస్తున్నారు. అతణ్ని పట్టుకునేందుకు పంజాబ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఆపరేషన్ ప్రారంభమైన మొదటిరోజు అమృత్‌పాల్ చిక్కినట్లే చిక్కి తప్పించుకున్నాడు. ఆ సమయంలో అమృత్‌పాల్ తన అనుచరులతో కలిసి మోటార్‌సైకిల్‌పై పారిపోయినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు అమృత్‌పాల్‌కు చెందిన 112మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో అతని మామ హర్జీత్‌సింగ్, డ్రైవర్ హర్‌ప్రీత్‌సింగ్, ఆర్థిక వ్యవహారాలు చూసే దల్జీత్‌సింగ్ ఉన్నారు. దల్జీత్‌సింగ్‌ను హర్యానాలోని గురుగావ్‌లో పట్టుకోగా.. హర్జీత్‌సింగ్, హర్‌ప్రీత్‌సింగ్ జలంధర్ రూరల్‌లో పోలీసులకు లొంగిపోయారు. అమృత్‌పాల్‌కు అంగరక్షకులుగా పని చేస్తున్న ఏడుగురిని కూడా పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. మరోవైపు వదంతులు వ్యాప్తి చెందకుండా పంజాబ్‌లో ఇంటర్నెట్, మొబైళ్లలో ఎస్ఎంఎస్‌లపై ఆంక్షలు విధించారు. మంగళవారం మధ్యాహ్నం వరకు ఆంక్షలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

యుకెలో జాతీయ జెండాను అవమానించే యత్నం

అమృత్‌పాల్‌ను పట్టుకునేందుకు భారత్‌లో పోలీసులు గాలింపు చేపట్టగా..యుకెలోని ఖలిస్థానీ అనుకూలురు నిరసనలకు దిగారు. లండన్‌లోని భారత హైకమిషన్ భవనాన్ని ముట్టడించారు. ఆ భవనంపై ఎగురవేసిన జాతీయ జెండాను కిందకు దించేసి అగౌరవపరిచారు. ఆదివారం జరిగిన ఈ ఘటనపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. నిరసనకారులను అదుపు చేయడంలో యుకె ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించింది. భారత దౌత్య కార్యాలయంతోపాటు అక్కడ పని చేసే సిబ్బంది భద్రత పట్ల నిర్లక్ష్యం తగదంటూ మండిపడింది. ఈ ఘటన అనంతరం భారత హైకమిషన్ సిబ్బంది భారీ త్రివర్ణ పతాకాన్ని దౌత్య కార్యాలయంపై ఎగురవేసింది.

హైకమిషన్ సిబ్బందికి భద్రత కల్పిస్తాం: యుకె ప్రభుత్వం

లండన్‌లో జరిగిన ఘటనపై యుకె ప్రభుత్వం స్పందించింది. భారత హైకమిషన్ సిబ్బందికి భద్రత కల్పిస్తామని యుకె విదేశాంగమంత్రి తారిక్ అహ్మద్ హామీ ఇచ్చారు.

ఖలిస్థానీయుల దుశ్చర్యను లండన్ మేయర్ సాదిఖ్ ఖాన్ ఖండించారు. ఈ తరహా విధ్వంసాన్ని తమ నగరంలో సహించబోమని హెచ్చరిం చారు. భారత్‌లోని బ్రిటీష్ హైకమిషనర్ అలెక్స్ ఎల్లిస్ కూడా దీనిపై స్పం దించారు. ఖలిస్థానీయుల చర్య ఆమోదయోగ్యమైనది కాదని విమర్శించారు.

ఉక్రెయిన్ వివాదమే అధినేతల చర్చల్లో కీలకం

మాస్కో చేరిన చైనా అధినేత జిన్‌పింగ్

మాస్కో మార్చి 20: ఉక్రెయిన్ యుద్ధంప్రారంభించిన తర్వాత మొట్టమొదటి సారిగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మాస్కోలో మూడురోజుల పర్యటన ప్రారం భించారు. రెండు దేశాలమధ్య నెలకొన్న సంబంధాలను మరింత పటిష్టంచేసు కోవడంతోపాటు ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలిపివేసేందుకు అనువైన మార్గాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో చర్చించేందుకు నిర్ణయించినట్లు దౌత్య వర్గాలు తెలిపాయి. ఉక్రెయిన్‌యుద్ధంపై ఇప్పటివరకూ చైనా తటస్థ వైఖరినే అవ లంభిస్తూ వచ్చింది. ఇపుడు జిన్‌పింగ్ రష్యా పర్యటన ప్రపంచదేశాల్లో ఆసక్తినిో ంకెత్తిస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యా ప్రపంచదేశాల్లో ఏకాకిగా మారింది. యూరోప్, అమెరికా వంటి అగ్రరాజ్యాలు ఇప్పటికే పలు ఆంక్షలను ప్రకటించినా పుతిన్ వెనక్కి తగ్గకుండా తన దండయాత్రను కొనసాగిస్తూనే ఉన్నారు. తన మూడురోజుల ట్రిప్‌కోసం జిన్‌పింగ్ మాస్కోలోని వ్నుకోవో ఎయిర్‌పోర్టుకు రాగానే రష్యా డిప్యూటి ప్రధానమంత్రి దిమిత్రి చెర్నిషెంకో ఆయన్ను రెడ్‌కార్పె ట్‌పై మిలిటరీ బాండ్ సంగీత వాద్యంతో స్వాగతం పలికి తోడ్కొని వెళ్లారు. తన పర్యటనతో రష్యా చైనా సంబంధాలు మరింత పటిష్టం అవుతాయన్న భావన వ్యక్తం అవుతున్నదని జిన్‌పింగ్ వెల్లడించారు. ఉక్రెయిన్ వివాదంపై 12 సూత్రాల నిబంధనావళిపైనే ఇరువురునేతలు చర్చించనున్నట్లు తెలిపారు. పుతిన్ జిన్‌పింగ్‌లు ముఖాముఖి సమావేశం తర్వాత మంగళవారం ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని విదేశీ సలహాదారు యూరి ఉషాకోవ్ వెల్లడించారు. చైనా అనుసరించే శాంతిప్రణాళికపైనే ఇపుడు ఇరువురు అగ్రనేతల చర్చల్లో కీలకంగా మారుతుందని అంచనా. ఈలోపు అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టు పుతిన్‌కు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసిన అంశంపైనా చర్చల్లో ప్రస్తావిస్తారని అంచనా. ఐసిసి ఇలాంటి రాజకీయంగాను, ద్వంద్వప్రమాణాలు అనుసరించే చర్యలకు పాల్పడకూడదని ప్రభుత్వఅధినేతలకు ఉన్న గౌరవాన్ని కించపరిచే లక్ష్యంతో పనిచేయకూడదని బీజింగ్ విదేశాంగశాఖ వ్యాఖ్యానించింది. రష్యా దినపత్రికల్లో జిన్‌పింగ్‌రాసిన గౌరవ సంపాదకీయంలో ప్రపంచాన్ని ఏ ఒక్క దేశమో శాసించలేదని వ్యాఖ్యలు చేసారు.

ఢిల్లీ వర్సిటీలో ఇద్దరు విద్యార్థుల డిబార్

బిబిసి డాక్యుమెంటరీ ప్రదర్శనకు సహకరించారని అభియోగం

ఖండించిన ఎన్ఎస్‌యుఐ

న్యూఢిల్లీ, మార్చి 20 : బిబిసి డాక్యుమెంటరీని క్యాంపస్‌లో ప్రదర్శించేందుకు సహకరించిన 8మంది విద్యార్థులపై ఢిల్లీ యూనివర్సిటీ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. వారిలో ఇద్దరిని యేడాదిపాటు ఎలాంటి పరీక్షల్లో పాల్గొనకుండా నిషేధం విధించగా, మిగతా ఆరుగురిపై తక్కువపాటి శిక్ష విధిస్తున్నట్లు ఓ అధికారిణి తెలిపారు. అయితే, ఆ శిక్ష ఏమిటన్నది స్పష్టం చేయలేదు. డిబార్‌కు గురైనవారిలో కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ఎస్‌యుఐ జాతీయ కార్యదర్శి లోకేశ్‌మగ్, లా ఫ్యాకల్టీ విద్యార్థి రవీందర్ ఉన్నారు. చుగ్.. ఆంథ్రో పాలజీలో డాక్టరేట్ విద్యార్థి. ఇండియా: ది మోడీ క్వశ్చన్ పేరుతో బిబిసి డాక్యు మెంటరీని రూపొందించింది. గుజరాత్‌కు ప్రస్తుత ప్రధాని మోడీ సిఎంగా ఉన్నపుడు(2002లో) జరిగిన మతకలహాల గురించి ఇందులో ప్రస్తావించారు. ఈ డాక్యుమెంటరీ ప్రదర్శనను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది(బ్లాక్ చేసింది).. ఆ నేపథ్యంలో ఈ యేడాది జనవరి 27న డియు క్యాంపస్‌లో దానిని ప్రదర్శిం చారు. అందుకు సహకరించినందున ఈ 8మంది విద్యార్థులపై చర్యలు తీసుకు న్నట్లు డియు రిజిస్ట్రార్ తన మెమోరాండంలో పేర్కొన్నారు. డాక్యుమెంటరీ ప్రదర్శనపై దర్యాప్తునకు ఏడుగురు సభ్యులతో కమిటీని యూనివర్సిటీ ఏర్పాటు చేసింది. కమిటీ సిఫారసులమేరకే ఆ 8మంది విద్యార్థులపై చర్యలు తీసుకు న్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు.అయితే, డియు రిజిస్ట్రార్ చర్యను ఎన్ఎస్‌యుఐ ఖం డించింది. పరీక్షలకు హాజరు కాకుండా విద్యార్థులపై ఆంక్షలు విధించడం అనైతిక మని ట్వీట్‌చేసింది. మరోవైపు ప్రదర్శన జరిగినరోజు తాను అక్కడ లేనని,తాను టివిచర్చలో మాత్రమే పాల్గొన్నానని చుగ్ తెలిపారు. అంతేగాక డాక్యుమెంటరీపై నిషేధం కూడా లేదని, బ్లాక్ మాత్రమే చేశారని కూడా ఆయన పేర్కొన్నారు.

కుటుంబ పెద్దదిక్కుగా ఉన్న మహిళలకు నెలకు వెయ్యి పథకం

తమిళనాడు బడ్జెట్‌లో మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం

చెన్నై, మార్చి 20: తమిళనాడు ప్రభుత్వం రెండేళ్లక్రితం ఎన్నికల హామీగా ప్రకటించిన విధంగా కుటుంబంలో పెద్దగా ఉన్న మహిళలకు నెలకు వెయ్యి రూపాయలు సాయం అందించనున్నట్లు ప్రకటించింది. ఈ ఏడాది సెప్టెం బరునుంచి మహిళలకు వెయ్యిరూపాయలు పథకం ప్రారంభించనున్నట్లు తెలిపింది. ద్రవిడియన్ నేత సిఎన్ అన్నాదురై జయంతి సందర్భంగా సెప్టెంబరు 15వ తేదీనుంచి ఈ కీలక పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్టాలిన్ ప్రభుత్వం ప్రకటించింది. అలాగే రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా తమ పార్టీకి లబ్దిచేకూరుతుందని, తమిళనాడు, పుదుచ్చేరిల్లో మొ త్తం 40 స్థానాలను ఈసారి కైవసం చేసుకునేందుకు వీలుగా ముందునుంచే కసరత్తులు సంధిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పళని వేల్ త్యాగరాజన్ మాట్లాడుతూ 2023:24 బడ్జెట్‌లో ప్రభుత్వం నెలవారీ సాయం పథకాన్ని ప్రకటించిందని, ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఈపథకం ప్రారంబిస్తారన్నారు. ఇందుకోసం ఏడువేల కోట్ల నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఈపథకంద్వారా రాష్ట్రమహిళల్లో సామాజిక ఆర్థిక సంక్షేమప్రగతి కనిపిస్తుందని అన్నారు. డిఎంకె వ్యవస్థాకుడు సిఎన్ అన్నాదురై జయంతి వచ్చే సెప్టెంబరు 15వ తేదీ కావడంతో ఆరోజునుంచే ఈ పథకం ప్రారం భిస్తామని తెలిపారు. అన్నాదురై తమిళనాడుకు 1967నుంచి 1969 వరకూ ముఖ్యమంత్రిగా పనిచేసారు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత తమిళనాడులో మొట్టమొదటి కాంగ్రెస్సేతర ప్రభుత్వం కొనసాగించిన ప్రముఖునిగా పేరువచ్చింది. అలాగే వార్షిక రెవెన్యూ లోటును 62 వేల కోట్లనుంచి 30వేల కోట్లకు తగ్గించామని తెలిపారు. ప్రభుత్వ రవాణా బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కొన సాగిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత ఉపాహార పథకం వంటివి అమలుకు తెస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక మంత్రి తన బడ్జెట్‌ప్రసంగం ప్రారంభించిన వెంటనే ప్రధాన విపక్షం ఎఐఎడిఎంకె నిరసన నినాదాలు చేసింది. పార్టీ ఎమ్మెల్యేలు తర్వాత వాకౌట్ చేసారు. అనూహ్యంగా ఎదురవుతున్న ద్రవ్యోల్బణం, ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర కొనసాగింపు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితి వంటివి రానున్న సవాళ్లుగా మంత్రి వివరించారు. జాతీయ సగటు కంటే గత ఏడాది అత్యుత్తమంగా పని చేసామని, రెవెన్యూలోటు, ఆర్థికలోటును కేంద్ర ప్రభుత్వంతో పోలిస్తే గణనీయంగా తగ్గించినట్లు తెలిపారు. చెన్నైలో జవహర్‌లాల్ నెహ్రూ ఔట్ డోర్‌స్టేడియంను 25కోట్లతో ఆధునీకరించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం వల్ల ప్రభుత్వ స్కూళ్లలో హాజరు పదినుంచి 30శాతానికి పెరిగిందన్నారు. రానున్న ఆర్థికసంవత్సరంలో తరగతి గదులు, ప్రయో గశాలలను మరుగుదొడ్లను 1500 కోట్లతో నిర్మించే ప్రణాళికలు అమలుకు వస్తాయన్నారు.

అణుదాడికి సిద్ధంగా ఉండండి: కిమ్ జోంగ్ ఉన్

ప్యాంగ్యాంగ్, మార్చి 20: ఏ క్షణమైనా అణు ప్రతిదాడి చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తన సైనిక దళాలను ఆదే శించారు. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వ రంగ సంస్థ సోమవారం ధ్రువీకరిం చింది. ఉత్తరకొరియా సరిహద్దుల్లో అమెరికా-దక్షిణ కొరియా వ్యూహాత్మక దళాలు సంయుక్తంగా సైనిక విస్తరణ చేయడాన్ని తప్పుబట్టారు. ఇరు దేశాలు సంయుక్తంగా ఉత్తరకొరియా అణుదాడులను తిప్పికొట్టేలా సైనిక విన్యాసాలు నిర్వహించాక కిమ్ నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. మరోవైపు డమ్మీ అణువార్ హెడ్‌తో ఉత్తరకొరియా ఆదివారం ఓ బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించింది. ఇది సుమారు 800 కిలోమీటర్ల దూరం ప్రయాణించి 800 మీటర్ల ఎత్తులో లక్ష్యాన్ని తాకింది. అణుదాడి ఎలా చేయాలనే అంశాన్ని పరీక్షించే క్రమంలో ఈ ప్రయోగం చేశారు. ఎటువంటి అవాంఛనీయ పరిస్థితుల్లో అయిని కచ్చితంగా దాడి చేసేలా దళాల సంసిద్ధతకు ఇది ఉపయోగపడనుందని ఉత్తరకొరియా చెబుతోంది. అమెరికా దళాలు ఫ్రీడమ్ షీల్డ్ పేరిట చేపట్టిన సంయుక్త సైనిక విన్యాసాల్లో స్ట్రాటజిక్ బాంబర్లను వినియోగించడంతో ఉత్తరకొరియా అణు పతిదాడులపై దృష్టిసారించింది. ఇటీవల కాంలో అమెరికా-దక్షిణ కొరియాలు నిర్వహించిన అతిపెద్ద సైనిక విన్యాసాలు ఇవే. వీటిల్లో బి-1బి, ఎఫ్-3ఎ యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. తాజాగా జరిగిన క్షిపణి పరీక్షకు కిమ్ తన కుమార్తె కిమ్ జుఏతో కలిసి హాజరయ్యారు.

ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ భయాందోళనలు

68.25 కోట్లకుపెరిగిన కేసులు: 68.19 లక్షలకు చేరిన మృతులు

జెనీవా, మార్చి 20: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగు తున్నాయి. వెల్లువెత్తుతున్న ఉపవేరియంట్లు, ఇన్‌ఫ్లుయేంజాలతో సతమతం అవుతున్న ప్రపంచంలో ఇపుడు కొత్తకేసులు మరింత కలవరపెడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి 68.25 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.19 లక్షలమంది చనిపోయారు. మరో 40,168 మందిపరిస్థితి ఆం దోళనగా ఉంది. రికవరీలు 65.54 కోట్లవరకూ ఉన్నాయి. మరో 2.02 కోట్ల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.73 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.25 లక్షలమంది చనిపోయారు. మరో 6450 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.87 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లోగల మొత్తం 12.53 కోట్లకు బాధితులు పెరిగారు. 16.18 లక్షలమంది చనిపోయినట్లు తేలింది. మరో 7413 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 12.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.42 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.49 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,515 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.81 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,187 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,65,226 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో 1.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,58,623 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,66,911 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల పరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 26,498 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లవరకూ ఉనానయి. మరో 1,26,656 మందిఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు ఆదేశాల నివేదికలు స్పష్టంచేస్తున్నాయి.

ఒక్కరోజులో కరోనా కేసులు 917, మృతి ముగ్గురు

దేశంలో మొత్తం బాధితులు 4,46,96,338

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి 20:భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 917 కేసులు నమో దయ్యాయి.మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,96,338కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,59,182 మంది కోలుకోగా 6350మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,806కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,39,737కి చేరగా,79,90,001 మంది వరకు కోలుకున్నారు.1,48,428మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,32,422కి చేరింది.అందులో 67,59,031మంది కోలుకున్నారు.71,595మంది మరణించారు. కర్ణాటకలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,453కి చేరింది.అందులో 40,34,519 మంది కోలుకున్నారు.40,318మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,601కి చేరింది.అందులో 35,57,188 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

తొమ్మిదినెలల్లో ప్రభుత్వ బ్యాంకులకు రూ. 70,167 కోట్ల లాభాలు

లోక్‌సభలో ఆర్థికమంత్రి భగవత్ కరద్



న్యూఢిల్లీ, మార్చి 20: ప్రభుత్వరంగ బ్యాంకులు ఏప్రిల్ డిసెంబరుకాలాల్లో నికరలాభాల్లో 40శాతం వృద్ధిని నమోదుచేసినట్లు ఆర్థికశాఖ సహాయ మంత్రి భగవత్ కెకరద్ వెల్లడించారు. బ్యాంకుల నిరర్థక ఆస్తుల నిష్పత్తి కూడా మెరుగుపడిందని, 14.6 శాతంనుంచి 5.53శాతానికి తగ్గిందని బ్యాంకుల పనితీరుక్రమేపీ మెరుగుపడిందని ఆయన అన్నారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ సంస్కరణలు బ్యాంకింగ్ రంగంలో మంచి ఫలితాలిచ్చాయన్నారు. బ్యాంకుల స్థిరాస్థి ప్రమాణాలు మరింత పటిష్టం అయ్యాయని, అదేవిధంగా ఎన్‌పిఎలు కూడా తగ్గినట్లు తెలిపారు. 2021:22 కాలంలో అన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల లాభాలు 66,543 కోట్లు కాగా క్రమేపీ పెరుగుతూ ప్రస్తుతం 70,167 కోట్లరూ పాయలు నికరలాభాలు మొదటి తొమ్మిదినెలల్లో ఆర్జించినట్లు తెలిపారు. అలాగే కేటాయింపులపరంగా నిష్పత్తి శాతం కూడా పెంచుకోగలి గాయ న్నారు. 46 నుంచి 89.9శాతానికి కేటాయింపులు పెంచినట్లు తెలిపారు. ఇక మూలధన నిష్పత్తి ఆధారంగాచూస్తే 11.5 శాతంనుంచి 14.5శాతానికి చేరిందని అన్నారు. ఐడిబిఐ బ్యాంకును మినహాయించి ఇతర అన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల మార్కెట్ విలువలు 2018లో 4.52 లక్షలకోట్లు ఉంటే 2022 డిసెంబరునాటికి 10.63 లక్షలకోట్లకు పెరిగినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. బ్యాంకులు గతంలో తక్షణ సవరణ కార్యాచయరణలో ఉండేవని ఆర్‌బిఐ ప్రవేశపెట్టిన ఈ పిసిఎ కార్యాచరణతో బ్యాంకులు మరింతగా మెరుగుపడినట్లు తెలిపారు. సమగ్ర వ్యూహాత్మక కార్యా చరణతోనే బ్యాంకులు మెరుగయ్యాయని, ఎన్‌పిఎలను పారదర్శ కంగా గుర్తించడం, పరిష్కారం, రికవరీ, పునఃమూలధనీకరణ, ఆర్థిక వాతా వరణపరిస్థితుల్లో సంస్కరణలు తీసుకురావడంవల్లనే ప్రభుత్వరంగ బ్యాంకులు నేడు మెరుగ్గాపనిచేస్తున్నాయన్నారు. బ్యాంకింగ్ రంగంలో ప్రభుత్వం గడచిన ఎనిమిదేళ్లగా సంస్కరణలు తీసుకువచ్చిం దన్నారు. రుణ క్రమశిక్షణ, బాధ్యాతా యుతమైన రుణమంజూరు, సుపరిపా లన మెరుగుపరచడం ద్వారా ఒక ఎత్తు అయితే టెక్నాలజీ, బ్యాంకుల విలీనం, బ్యాంకర్లలో విశ్వాసంతోపాటు కస్టమర్లలో కూడా విశ్వాసం పెంచడం వంటివిచేపట్టినట్లు తెలిపారు. కేంద్ర రవాణా హైవేశాఖల సమాచారం ప్రకారం మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, లక్షద్వీప్‌లను మినహాయిస్తే మొత్తం 30.48కోట్ల వాహనాలు నడుస్తుంటే వాటిలో 16.54 కోట్ల వాహనాలకు బీమా లేదని తెలిపారు. మొత్తం 36 ప్రభుత్వరంగ సంస్థలు లేదా అనుబంధ సంస్థలు, యూనిట్లు, జాయిం టువెంచర్లు, బ్యాంకుల్లో పెట్టుబడుల ఉపసంహరణకు ఆమోదం తెలిపింద న్నారు. మొత్తం 36 కేసుల్లో 33 కేసులను దీపమ్ పర్యవేక్షిస్తోం దని, మూడు కేసులను సంబంధిత మంత్రిత్వశాఖలు చూస్తున్నట్లు తెలిపారు. దీపమ్ నిర్వహిస్తున్న 33 కేసుల్లో పది కేసులు పూర్తి అయ్యా యని, ఐదు ప్రభుత్వరంగసంస్థలు మూసివేతకు ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఒక కేసు ప్రస్తుతం లిటిగే షన్‌లో నిలిచిపోయింది. మరోకేసు కార్పొరేట్ దివాలా పరిష్కారప్రక్రియలో ఉంది. ఎన్సీఎల్టీలో కొనసాగుతు న్నదన్నారు. మరో రెండు లావాదేవీలు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి వివరిం చారు. మరో 14 సంస్థల్లో లావాదేవీలు వివిధ దశల్లో ఉన్నాయని భగవత్‌కరద్ తెలిపారు. ఇతర ప్రభుత్వరంగ సంస్థలపై ప్రభుత్వం తన నియంత్రణలోనే ఉంచుకున్నదని పెట్టుబడుల ఉపసం హరణ మైనార్టీ వాటా విక్రయం మాత్రమే ఉంటుందని, సెబీ ఆమో దించిన పద్ధతులే అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఐపిఒ, ఆఫర్‌ఫర్‌సేల్, బైబాక్ షేర్లు వంటివి కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

కర్ణాటకలో 40శాతం కమీషన్ల ప్రభుత్వం

బెలగావి ర్యాలీలో రాహుల్ ధ్వజం

బెలగావి, మార్చి 20: కర్ణాటకలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి ఎఐసిసి మాజీ అధ్యక్షుడుఎంపి రాహుల్‌గాంధీ శ్రీకారంచుట్టారు. కర్ణాటకలోప్రస్తుతం 40శాతం కమిషన్ల ప్రభుత్వం నడుస్తోందని ధ్వజమెత్తారు. బిజెపిని రాష్ట్రంలో ఓడించేందుకు నేతలందరూ సమిష్టిగాపనిచేయాలని, కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మెజార్టీ సాధిస్తుందన్న నమ్మకం తకు ఉందన్నారు. యువతకు నిరుద్యోగ భృతిని అధికారంలోకి వచ్చీరాగానే అమలుచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే మూడు ఎన్నికల హామీలు కురపించింది. అన్ని కుటుంబాలకు 200 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్ గృహజ్యోతికింద అందిస్తామని, రెండువేల రూపాయలు నెలావారీ అలవెన్సును ప్రతి కుటుంబంలోని మహిళకు గృహలక్ష్మిరూపంలో అందచేస్తామని ప్రకటించింది. అలాగే నిరుపేద కుటుంబాలకు అన్నభాగ్య పథకం కింద ప్రతి కుటుంబానికి పదికిలోల బియ్యం అందించనున్నట్లు తెలిపారు. ఉత్తర కర్ణాటకలోని బెలగావిలో ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ ఈదేశం ప్రతి ఒక్కపౌరునికి సంబంధిం చినదని, కేవలం ఏ ఇద్దరు ముగ్గురికో చెందినది కాదని, ఆదాని వంటి వారికి చెందినది కాదని అన్నారు. ఎంపికచేసిన ప్రముఖులు ప్రస్తుతం బిజెపి స్నేహి తులే అన్ని ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. ఇదొక భారీ అవినీతి కుంభ కోణంగా ఆయన చెప్పారు. రాహుల్‌తోపాటు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే మాట్లాడుతూ పట్టభద్రులకు నెలవారీగా మూడువలే భృతి అందిస్తామని, డిప్లొమా హోల్డర్లకు రెండేళ్లపాటు నెలకు 1500 చెల్లిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని బసవరాజ్‌బొమ్మై ప్రభుత్వంపై రాహుల్‌ధ్వజమెత్తారు. అత్యంత అవినీతి ప్రభుత్వమని, 40శాతం కమీషన్ల ప్రభుత్వమని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చినవెంటనే అన్ని ప్రభుత్వరంగ ఖాళీలను భర్తీచేస్తామన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్‌నాయకులందరూ సమిష్టిగా ఐకమత్యంతో పనిచేస్తున్నారని, కాంగ్రెస్ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం ఖాయం అన్నారు. వచ్చే మేనెల లోనే కర్ణాటక అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి.

సహజీవన బంధాలను రిజిస్టర్ చేయాలంటూ పిటిషన్, సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ, మార్చి 20: సహజీవనంపై దాఖలైన ఓ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. ఆ సంబంధాలను రిజిస్టర్ చేసేలా కేంద్ర ప్రభుత్వం నిబంధనలు రూపొందించాలంటూ చేసిన అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. అది తెలివి తక్కువ ఆలోచన అని పిటిషన్‌దారుపై మండిపడింది. కాల్ సెంటల్ ఉద్యోగి శ్రద్ధా వాకర్‌ను తన సహజీవన భాగస్వామి ఆఫ్తాబ్ పూనావాలా అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే రాణి అనే మహిళ సుప్రీంకోర్టులో ఓ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన సిజెఐ జస్టిస్ డిజవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం, పిటిషన్‌దారుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌తో సహజీవనం చేసేవారికి భద్రత కల్పించాలని చూస్తున్నారా? లేదా అలాంటి బంధంలోకి ఎవరూ వెళ్లొద్

గడీల పాలన పోవాలి.. ప్రజారాజ్యం రావాలి

పిప్రి ప్రాంతంలో ఐడో రోజు కొనసాగుతున్న భట్టి పాదయాత్ర

- 40 యేళ్లుగా ప్రాతినిధ్యంలేని పిప్రి ప్రాంతం నుండి భట్టి పాదయాత్ర
- వాడావిడి, ఆర్భాటాలు లేకుండా జనంలో ఒకడిలా నడక

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త: సిఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర 5వ రోజుకు చేరింది. ఆదిలాబాద్ జిల్లా పాదయాత్ర ముగించుకుని సోమవారం ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ మండలం జామ్గం, జైనూర్ పవర్ గూడ, ఉసేగాం, పోచంలొద్ది, జామ్నే గ్రామాల్లో పాదయాత్ర కొనసాగింది. భట్టి విక్రమార్క గిరిజనులతో మమేకమై వారి సమస్యలను సావధానంగా ఆలకించారు. వారసత్వంగా వస్తున్న భూములను పేరు మార్చు కోవడం కోసం 4000 లంచం అడుగుతున్నారని, అడవి బిడ్డలమైన మమ్మల్ని అడువుల్లోకి పోనివ్వడం లేదని పెళ్లిళ్లకు ఇతర శుభకార్యాలకు చిన్న పందిరి కూడా వేసుకోనివ్వడం లేదని, వేస్తే జరిమానాలు విధిస్తున్నారని వారు గోడు వెళ్లబోసుకున్నారు. మిషన్ భగీరథ ట్యాంకులు కట్టి బిల్లులుతీసుకుని పోయారని, నల్లాలు మాత్రం బిగించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులకు ఆరు నెలలు గడుస్తున్నా డబ్బులు ఇవ్వడం లేదంటూ ఖానాపూర్ నియోజకవర్గం బోయ గూడ ప్రజలు కన్నీళ్లతో, తమ కష్టాలను భట్టి విక్రమార్క ముందు ఏకరవు పెట్టారు. దానికి స్పందించిన భట్టి అడవి మన హక్కు మన సంస్కృతి మన సాంప్రదాయం, వీటిని ఆపేదెవడు వచ్చేది కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజాప్రభుత్వమే అప్పుడు మీకు భూములు వస్తాయి, నీళ్లు వస్తాయని గ్రామస్థులకు భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు.

హుషారుగా, వాడావిడి....ఆర్భాటాలు లేకుండా...

ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్తూ...ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ...ప్రతి గుండెను తడుతూ... అందరికీ భరోసా ఇస్తూ, సామాన్యులకు చేరువుగా, ప్రతి గడపను తాకుతూ, ప్రతి ఒక్కరి గోడు వింటూ... మీ కోసమే వచ్చాను, మీకు అండగా ఉంటా.. అని ధైర్యం కల్పిస్తూ. మరోసారి నాటి వైఎస్ఆర్ పాదయాత్రను గుర్తు తెచ్చేలా కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్క మల్లు చేస్తున్న పాదయాత్ర ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతం, అమాయక ప్రజలు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియని ప్రజలకు నేరుగా వచ్చిన ఈ అవకాశం వారు చెపుతున్న సమస్యలను వింటూ వారికి రేపటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సమస్యలను తీరుస్తాము అని భరోసా ఇస్తూ..మీకు నేను అండగా ఉంటా, మీ సమస్యలను తీర్చే వరకు నేను పోరాటం చేస్తా అని వారికి ధైర్యం కలిపిస్తూ భట్టి యాత్ర కొనసాగిస్తున్నారు.

ఆదిలాబాద్ జిల్లాలో బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో ప్రాతినిధ్యం లేక నలభై ఏళ్లు, అలాంటి ప్రాంతం నుండి యాత్రను మొదలు పెట్టడం అనేది నిజంగా రాజకీయంగా సాహసమే అని చెప్పాలి, కానీ భట్టి విక్రమార్క గురించి తెలిసిన వారు చెప్పే మాటలు వింటే ఆయన రాజకీయ ప్రస్థానం మొత్తం సాహసమే అంటారు. నాడు మండు వేసవిలో వైఎస్సార్ పాదయాత్ర మొదలు పెట్టి డేవేళ్లలో ప్రారంభమైన రోజు వరుణుడు కరుణించాడు అలాగే భట్టి విక్రమార్క పాదయాత్ర మొదలు పెట్టిన పిప్రిలో కూడా వరుణుడు ఆశీర్వదించడంతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రానున్నది అని యావత్ తెలంగాణ కాంగ్రెస్ క్యాడర్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

'యోధ స్వరాజ్యం యాదిలో' పుస్తకాన్ని ఆవిష్కరించిన దృశ్యం

'నిజాం సర్కార్‌ను గడగడలాడించిన మల్లు స్వరాజ్యం'

హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 20, ప్రభాతవార్త: నిజామ్ సర్కారుకు గడగడలాడించిన మహాయోధురాలు మల్లుస్వరాజ్యం అని వక్తలు పేర్కొన్నారు. 'యోధ స్వరాజ్యం యాదిలో' పుస్తకావిష్కణ కార్యక్రమం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్థంతి సభ సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) సీనియర్ నాయకురాలు హైమావతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్, భూమిక ఎడిటర్ సత్యవతి, ఐద్వా జాతీయ నాయకురాలు ఎస్.పుణ్యవతి, ప్రముఖ విశ్లేషకులు తెలకపల్లి రవి, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి, ఐద్వా ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి రమాదేవి మాట్లాడారు. చిన్నతనంలోనే తుపాకీ ఎక్కుపెట్టి పోరాడిన ధీరవనిత మల్లుస్వరాజ్యం అని అన్నారు. ప్రస్తుతం మహిళలు, ప్రజలు తమ సమస్యలపై గళమెత్తాల్సిన అవసరం ఉందని ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాల్సిన అవసరం ఉందని, మల్లు స్వరాజ్యం ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. పుణ్యవతి మాట్లాడుతూ మల్లుస్వరాజ్యంతో సుదీర్ఘకాలం తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ మహిళలు ఎదుర్కొనే అనేక సమస్యలపై మహిళలను చైత్యం చేస్తూ అనేక పోరాటాలు చేశారని, నేటి యువతకు అటువంటి యోధల గురించి చెప్పి వారికి కర్తవ్యబోధ చేయాలని చెప్పారు. మల్లులక్ష్మి మాట్లాడుతఊా నేడు మహిళలు మరింత ప్రమాదకర పరిస్థితులలో బ్రతకాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలందరిని మల్లుస్వరాజ్యం స్ఫూర్తితో పోరాటాలకు సమాయత్తం చేయాలని చెప్పారు. ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి.జ్యోతి, ప్రముఖ రచయిత సజయ, పీవోడబ్ల్యు నాయకురాలు సంధ్య, రైతు నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి, ఐద్వా రాష్ట్ర నాయకులఊ ఇందిరా, ఎం.భారతి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో వేధింపులు.. యువతి ఆత్మహత్య

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త: ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేసిన కారణంగా మరో యువతి ఆత్మహత్య, సోమవారం చికిత్స పొందుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మృతి వివరాల్లోకి వెళితె మార్చి 18వ తేదిన సాయంత్రం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎంబడి సాయిష్మా అనే అమ్మాయిని అదే గ్రామానికి చెందిన నలిమెల వినయ్ కుమార్ కొంతకాలంగా ప్రేమ పేరుతో, పెళ్లి చేసుకోవాలని పదేపదే తనను వేధింపులకు గురి చేశాడని, తనకి ఇప్పటికే వేరే ఆయనతో నిశ్చితార్థం అయిందని నన్ను హించవద్దని సాయిష్మా కోరిన వినయ్ వినలేదని, నన్ను ప్రేమించకపోయినా పెళ్లి చేసుకోకపోయినా నీ తల్లి,తండ్రిని చంపేస్తానని నీ సంగతి చూస్తానని అమ్మాయిని వేధింపులకు గురి చేశాడని చాలాసార్లు ఫోన్లు చేసి టార్చర్ పెడుతూ నువ్వు చచ్చిపో అని బెదించాడని అతని వేదింపులు తట్టుకోలేక మనస్థాపానికి గురై సాయిష్మా గత శనివారం సాయంత్రం నాలుగు గంటలకు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన అమ్మాయిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తీసుకు వచ్చారు అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించడం జరిగింది. సాయిష్మా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మార్చి 20 సోమవారం రోజున మృతి చెందింది. వినయ్ కుమార్ వల్లే తన కూతురు చనిపోయిందని ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వినయ్ పై తగిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దండేపల్లి పోలీసులు తెలిపారు.

కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన డిజిపి, సైబరాబాద్ సిపి

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో కొత్తగా ఏర్పాటు కానున్న తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిఎస్‌సిఎస్ బి) కార్యాలయ పనులను డిజిపి అంజనీ కుమార్ సోమవారం పరిశీలించారు. డిజిపి వెంట టిఎస్‌సిఎస్‌బి డైరక్టర్‌గా వున్న సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, నగర పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళా హన్నా నూతన్, సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్, నిఘా విభాగం ఎస్‌పిలు విజయ్ కుమార్, విశ్వజిత్, టి ఎస్‌సిఎస్‌బి ఎస్‌పి రఘువీర్ తదితరులు వున్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న టిఎస్‌సిఎస్‌బి వల్ల అనేక ప్రయోజనాలు వున్నాయని తెలిపారు. సైబర్ నేరాల నివారణకు, నేరగాళ్ల భరతం పట్టేందుకు ఈ విభాగం ఎంతగానో ఉపయోగపడుతుందని డిజిపి తెలిపారు. కమాం డ్ కంట్రోల్‌లోని రెండు అంతస్తుల్లో టిఎస్‌సిఎస్‌బి నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో అదనపు పోలీసు బలగం కోసం సర్కారు నాలుగు వేల కొత్త పోస్టులను మంజూరు చేసిందని, ఇందులో 500 పోస్టులు కేవలం టిఎస్‌సిఎస్‌బి కోసం

కమాండ్ కంట్రోల్‌లో కొత్తగా ఏర్పాటుకానున్న టిఎస్‌సిఎస్‌బి కార్యాలయ పనులను పరిశీలిస్తున్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర తదితరులున్నారు

ఉద్దేశించినవని డిజిపి తెలిపారు. ఏప్రిల్ నెలాఖరుకు టిఎస్‌సిఎస్‌బి ప్రారంభం కానుందని ఆయన వెల్లడించారు.

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

- ఎకరాకు రూ. 20వేలు ఇచ్చి ఆదుకోవాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: రాష్ట్రంలో అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. గత నాలుగు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలకు 5 లక్షల ఎకరాల్లో ధాన్యం, మామిడి, మొక్కజొన్న, జొన్న, పసుపు, పొద్దుతిరుగుడు, కూరగయాలు తదితర పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పిడుగులు పడటంతో ప్రాణనష్టం, ఆస్థినష్టం జరిగిందన్నారు. గొర్రెలు, మేకలు, కోళ్లు చనిపోయాయన్నారు. తక్షణమే నష్టాల గణాంకాల పూర్తి వివరాలను సేకరించి, నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 2018 నుంచి నేటి వరకు 1500 కోట్ల పంటల నష్టం వాటిల్లింది. 2020 నుంచి 2023 వరకు రూ. 1787 కోట్లు 15వ ఫైనాన్స్ కమిషన్‌లో ప్రకటించినా నేటికీ నష్టపరిహారం అందింది నామమాత్రమేనని అన్నారు. 2022 వానాకాలంలో అధిక వర్షాల వల్ల 11 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని.. 6 మంది మరణించారని గుర్తు చేశారు. ఈ ఏడాదిలోనే రూ. 3500 కోట్ల నష్టం వాటిల్లిందని దానికితోడు ప్రస్తుత వానలతో రైతులు త్రీవంగా నష్టపోయారని చెప్పారు. జరిగిన నష్టంపై వెంటనే కేంద్రానికి లేఖ రాసి పరిశీలనకు ప్రత్యేక టీమ్‌ను పంపించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరాలన్నారు. నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20వేల చొప్పున పరిహారం చెల్లించాలని తమ్మినేని డిమాండ్ చేశారు. ఇళ్లు దెబ్బతిన్న వారికి, జీవాలు ఇతరత్రా నష్టం జరిగిన వారికి ఆర్థిక సహాయం అందించాలన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించి వారి కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 3వేల కోట్లను కేటాయించాలని తమ్మినేని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

హత్యకు గురైన సరిత, పక్కన కుమారుడు, కూతురు (ఫైల్)

భార్యను గొంతు నులిమి చంపిన భర్త

శంకర్‌పల్లి, మార్చి 20, ప్రభాతవార్త : కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు. మద్యానికి బానిసై జులాయిగా తిరుగుతూ వ్యక్తి తన భార్యను గొంతు పిసికి అతిదారుణంగా హతమార్చాడు. కొజ్జగూడెంకు చెందిన సరిత(25)ను శంకర్‌పల్లి మండలం కొత్తపల్లికి చెందిన ఒగ్గు శ్రీకాంత్‌తో ఏడేళ్ల క్రితం వివాహం జరిపించారు. ఆరు నెలల వరకు అంతా బాగానే ఉన్న శ్రీకాంత్ ఆ తర్వాత నిత్యం భార్యను వేధించేవాడు. శారీరకంగా వేధిస్తూ ఇబ్బందులకు గురి చేసేవాడు. దాంతో 15 సరిత తల్లిగారిల్లు కొజ్జగూడెం గ్రామానికి వచ్చింది. శ్రీకాంత్ అత్తారింటికి వచ్చి భార్యను తనతో పంపించాలని కోరగా అత్తమామలు పంపించలేదు. దాంతో కొత్తపల్లి గ్రామాని కి వెళ్లిన శ్రీకాంత్ ఇంట్లో ఉరేసుకునేందుకు ప్రయత్నించాడు. శ్రీకాంత్ తల్లి.. కోడలు సరితకు ఫోన్‌చేసి నీవు రాకపోతే ఉరేసుకుని చనిపోతాడట.. మేము ఆపామని తెలిపింది. ఆ తర్వాత ఒకటి, రెండు రోజులకు శ్రీకాంత్ తల్లి తదితరులు కలిసి కొజ్జగూడెం వెళ్లి సరితతోపాటు పిల్లలను తీసుకెళ్లారు. అయితే ఆదివారం రాత్రి శ్రీకాంత్ భార్యను కాలితో తొక్కి, ఆమెను గొంతు పిలికి హత్య చేశాడు. అదే రాత్రి 11:30గంటలకు శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి భార్యను చంపానని చెప్పి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. తల్లి చనిపోవడం, తండ్రి జైలుకు వెళ్లడంతో వర్షిత్(5), ప్రీతిక(3)లు దిక్కులేని వారయ్యారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

ప్రభుత్వం నిరుద్యోగ భృతి కల్పించాలి

లీకేజీపై సిట్టింగ్‌జడ్జితో విచారణ చేయించాలి

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించాలని, టిఎస్‌పిఎస్సీలో క్వాలిపై అయిన ప్రతి విద్యార్థికి లక్ష రూపాయలు అందజేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంతో మాట్లాడుతూ టిఎస్‌పిఎస్సీ పేపర్లు లీకేజితో లక్షలాది మంది నిరుద్యోగ యువత క్షోభ పడుతోందని,చైర్మన్ జనార్థన్‌రెడ్డి రాజీనామా చేయకుండా ఇంకా కుర్చీ పట్టుకొని వేలాడడం సిగ్గుచేటు అన్నారు.

పేపర్ లీకేజికి బాధ్యత వహించాల్సిన చైర్మన్ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలోనే విచారణ చేపడితే వాస్తవాలు ఎలా వెలుగులోకి వస్తాయని ఆయన ప్రశ్నించారు. సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలన్నారు. ప్రసార సాధనాలపై ఆంక్షలు,చర్యలు సరికాదన్నారు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకు,వెన్నంటి ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరినాగభూషణం,పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్,కౌన్సిలర్ నక్క జీవన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ గురుకులాల్లో పోస్టుల భర్తీ జాప్యం

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ గురుకులాల్లో పోస్టుల భర్తీ ప్రక్రియ మరింత జాప్యం కానుంది. ఈ గురుకులాల్లో 9,096 పోస్టుల భర్తీకి సంబంధించి జూన్ నెలలోనే ఆర్థిక శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వీటిలో బిసి గురుకులాలకు సంబంధించి 3,870 పోస్టులు, సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాల్లో 2,267 పోస్టులు, గిరిజన గురుకులాల్లో 1,514 పోస్టులు, మైనార్టీ గురుకులాల్లో 1,445 పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీ నిమిత్తం తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ నోటిఫికేషన్ ఇవ్వకుండా తాస్సారం చేస్తూ వస్తోంది. అయితే జనవరి చిరల్లో 1,900 పోస్టుల భర్తీకి ఆనుమతి ఇచ్చినట్లు ఆర్థిక శాఖ ప్రకటించింది. అయినా గురుకుల విద్యాలయాల సంస్థ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ ఇప్పటి వరకూ ఇవ్వ లేదు. ఇక ఇప్పుడు పబ్లిక్ సర్వీసు కమిషన్ పోస్టుల భర్తీ నియామక వ్యవహారంతో ఈ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ మరింత జాప్యం కానుంది.

టిఎస్ ఆర్‌జెసి సెట్‌కు 31 వరకు దరఖాస్తుల స్వీకరణ.. మే 6న పరీక్ష

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్ఆర్‌జేసీ సెట్-2023 పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 31 వరకు అవకాశం కల్పించినట్టు సొసైటీ కార్యదర్శి రమణ కుమార్ తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 35 ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 31 వరకు స్వీకరించనున్నారు. ఏప్రిల్ నెలలో 10వ తరగతి పరీక్షలకు హాజరుకాబోయే విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పరీక్షలను మే 6న నిర్వహించనున్నట్టు రమణ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెంచిన గడువును విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో కొత్తగా 1,700 పిఎసిఎస్‌లు

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను (పీఏసీఎస్) భారీగా పెంచాలని రాష్ట్ర సర్కార్ యోచిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 906 సహకార సంఘాల ఉండగా, వాటిని ఏకంగా 2,600 వరకూ పెంచాలని ఆలోచన చేస్తోంది. కేంద్ర ప్రతిపాదనలకు అనుగుణంగా రాష్ట్రంలో సహకార వ్యవస్థను విస్తరిచడంతో పాటు, దాన్ని పటిష్టం చేయాలని నిర్ణయించినట్లు సహకార శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా దేశంలో సహకార వ్యవస్థ బలోపేతానికి ఇటీవల కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ప్రతీ గ్రామ పంచాయతీలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, పాడి, మత్స్య సహకార సంఘాల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ తెలిపింది. వీటికి సంబంధించి దాదాపు ఏడాది కాలంగా ఈ నూతన సహకార విధానానికి అవసరమైన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వాల నుండి కేంద్ర ప్రభుత్వం కోరుతోంది. దేశ వ్యాప్తంగా మొత్తం 8 లక్షల 6 వేల సహకార సంఘాలు ఉన్నాయి. వాటిలో 63 వేల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు క్రియాశీలకంగా పని చేస్తున్నాయి. వాటిని 2026 సంవత్సరానికి కల్లా 3 లక్షలకు పెంచాలని కేంద్రం నిర్ణయించింది. నేటికీ సహకార సంఘాలు లేని గ్రామాల్లో బహుళార్థ సాధక, పాడి రైతుల కోపరటివ్‌లు, మత్స్యకార సహకార సంఘాలను నెలకొల్పాలని ప్రతిపాదించింది. 2024 మార్చి 31 తేదీకి ముందే ప్రారభించే కొత్త సహకార సంఘాలకు నూతన పరిశ్రమల మాదిరిగా 15 శాతం పన్ను రాయితీ ఇవ్వనుంది. ఈ నేపథ్యంలోనే 2023-24 వార్షిక బడ్జెట్‌లో 1,149 కోట్ల రూపాయలను కేటాయించింది. వీటిని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు చేరువలో ఉండేలా సహకార సంఘాలను ఏర్పాటుకు ఉపక్రమిస్తున్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి.

పెంచిన ఒయు పిహెచ్‌డి అడ్మిషన్ ఫీజు తగ్గించాలి

ఎఐవైఎఫ్ డిమాండ్

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్ పొందిన విద్యార్థుల కోర్సు ఫీజును రూ. 2 వేల నుంచి రూ. 25వేలకు పెంచడం దారుణమని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ మండిపడింది. వెంటనే పెంచిన ఫీజును తగ్గించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె దర్శేంద్ర డిమాండ్ చేశారు. పీహెచ్‌డీ అడ్మిషన్ ఫీజును పెంచడం అంటే పేద, బడుగు, బలహీన వార్గల వారికి ఉన్నత విద్యను దూరం చేసే కుట్రలో భాగమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రభుత్వానిదా? లేకపోతే ప్రైవేటుదా? అని ప్రశ్నించారు. స్వయంప్రతి కలిగిన ఓయూ ప్రస్తుత వీసీ అనాలోచిత నిర్ణయాల కారణంగా విద్యార్థులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పీహెచ్‌డీ అడ్మిషన్ ఫీజు రూ. 2000 ఉండగా.. అదికాస్త ఇప్పుడు రూ. 25000 పెంచారని మండిపడ్డారు. ఈ నెల 16న ఫలితాలు ప్రకటించారని .. వాటిలో అర్హత పొందిన వారు ఈ నెల 18 నుంచి 21 వరకు ఉత్తీర్ణత పొందిన వారు రూ. 25,000 ఫీజు చెల్లించి అడ్మిషన్ తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఎన్నో ఆకాంక్షలతో ఉన్నత విద్య అభ్యసించాలనే పీహెచ్‌డీ ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు పెంచిన ఫీజును కట్టలేక తమ అడ్మిషన్లను కోల్పోయే ప్రమాదమున్నదని వారు ధ్వజమెత్తారు.

టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్దన్‌రెడ్డిని తక్షణమే తొలగించాలి

లీకేజీ కేసును సిబిఐకి అప్పగించాలి : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 20, ప్రభాతవార్త: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డిని వెంటనే తొలగించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఇదే అంశంపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను కలిశామని, త్వరలో రాష్ట్రపతిని కలుస్తామని, అవసరమైతే సుప్రీం కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని వేస్తామన్నారు. మచ్చలేని ఐఎఎస్ అధికారిగా ఉన్న జనార్దన్‌రెడ్డి 35 ఏళ్ల సర్వీస్ ఒకెత్తు అయితే 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు ఒకెత్తని అన్నారు. సోమవారం చిక్కడపల్లిలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగుల భరోసా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నపత్రాల ప్రింటింగ్, అప్రూవల్ అధికారం టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌కు మాత్రమే ఉంటుందని, అలాంటప్పుడు పేపర్లు ఎలా లీకయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో జనార్దన్‌రెడ్డిని నిందితుడిగాచేర్చి విచారించాలని డిమాండ్ చేశారు. పేపర్ల లీకేజీని మంత్రి కెటిఆర్ చిన్న విషయంగా చూస్తున్నారని, అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌కు వెళితే కెటిఆర్‌కు నిరుద్యోగుల బాధలు తెలుస్తాయని అన్నారు. కెటిఆర్ పరోక్షంగా 'సిట్'కు దిశానిర్దేశం చేస్తున్నారని, ఆయన ఏ హోదాలో టిఎస్‌పిఎస్‌సి తరఫున మాట్లాడుతున్నారని నిలదీశారు. రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, ఉద్యమకారుల ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని, టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగుల ఫోన్‌లు ఎందుకు ట్యాప్ చేయరని ప్రశ్నించారు. అంతేకాకుండా బిజెపిలో పనిచేసే ఐటి కార్యకర్తలను టిఎస్‌పిఎస్‌లో ఎలా నియామకం చేస్తారని అన్నారు. ప్రశ్నపత్రాలు మోండా మార్కెట్ కంటే దారుణంగా తయారయ్యాయని, 15రకాల ప్రశ్నపత్రాలు లీకయ్యాయని అన్నారు. టిఎస్‌పిఎస్‌సిలో బిఆర్ఎస్ నేత, సిఎం కార్యాలయంలో పనిచేసే అధికారి బంధువు కూడా కమిషన్ సభ్యుడిగా ఉండడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారాయని అన్నారు. ప్రస్తుతం లీకైన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలన్నిటిని రద్దు చేయాలని, భవిష్యత్తులో జరగబోయే ఉద్యోగాలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను కూడా రద్దుచేసి తిరిగి కొత్తగా తయారు చేయాలని డిమాండ్ చేశారు. లీకేజీ వ్యవహారాన్ని నిగ్గు తేల్చాలంటే ఈ కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని చేయాలని డిమాండ్ చేశారు. నీళ్లు, నియామకాలు, నిధులు(ఎన్ఎన్ఎస్) పేరుతో వచ్చిన తెలంగాణ నేడు లిక్కర్, లివ్ట్, లీక్(ఎల్ఎల్ఎల్) స్కీంగా మారిందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులంతా అధైర్యపడకుండా కష్టపడి చదావాలని, మీ వెనుక ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్

థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు..

≫ కేసు విచారణలో భాగంగా ఇ ప్పటి వరకు సిట్ అధికారులు నిందితులను 20 గంటల వరకు విచారించి పలు అంశాలపై వివరాలు సేకరించారు. ఇదే సమయంలో కమిషన్ కార్యాలయంలో నింది తులు హ్యాక్ చేసిన కంప్యూటర్‌ను, ప్రశ్నా పత్రాలను దొంగిలించిన కంప్యూటర్‌ను జప్తు చేశారు. వీటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. దీంతో పాటు అందరు నిందితుల సెల్‌ఫోన్‌లను జప్తు చేసి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. కాగా ఈ కేసులో సోమవారం నాటి విచారణలో సిట్ అధికారులు మరిన్ని వివరాలు సేకరించారని సమాచారం. రాజశేఖర్, ప్రవీణ్, రేణుకలు పక్కాగా వ్యవహరిం చి ఈ స్కాంకు తెరలేపినట్లు ఈడీ ఆధారాలు సేకరించిందని సమాచారం. కాగా ఈ కేసులో నిందితుల విచారణ మ రో మూడు రోజులు కొనసాగనుంది. ఆ తరువాత నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించనున్నారు. మరోవైపు ఈ కేసులో సోమవారం నాడు రెండు కీలక పరి ణామాలు చోటుచేసుకున్నాయి. ఇందులో మొదటిది ఈ కేసులో సూత్రధారిగా వున్న రాజశేఖర్ సతీమణి సుచరిత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తూ తన భర్తపై సిట్ పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. తన భర్తకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించాలని, దీనిపై వెంటనే అడ్వకేట్ కమిషన్ నియమించాలని, వెంటనే మ ధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఆమె తన పిటిషన్‌లో కోరారు. సుచరిత పిటిషన్‌పై స్పందించిన సర్కారు న్యాయవాది అలాంటిదేమి లేదని, నిందితులను జైలు నుంచి సిట్ కార్యాలయానికి తరలించినపుడు వైద్య పరీక్షలు చేయించామని, తిరిగి కస్టడీ ముగిసిన తరువాత మరోసారి పరీక్షలు చేయిస్తామని, ఈ ప్రక్రియ అంతా నాంపల్లి కోర్టు ఆదేశానుసారం జరుగుతుందని తెలిపారు. ఈ వాదనలను సుచరిత తరపు న్యాయవాది విభేదించారు. దీనిపై జోక్యం చేసుకున్న హైకోర్టు ఈ విషయంలో మధ్య ంతర ఉత్తర్వులు ఇవ్వడం కుదరదని, మీకు ఏమైనా అభ్యంతరాలు వుంటే నాంపల్లి కోర్టులో వేరుగా పిటిషన్ దాఖలు చేయాలని పేర్కొంది. రాజశేఖర్ సతీమణి సుచ రిత హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ నేపథ్యంలో సిట్ అధికారులు అందరు నిందితులకు సోమవారం సాయంత్రం అత్యవసరంగా వైద్య పరీక్షలు చేయించారు. కోఠి లోని సర్కారు ఆసుపత్రిలో వీరికి వైద్య పరీక్షలు చేయించారు. ఈ పరీక్షలో అందరు ఆరోగ్యంగా వున్నట్లు తేలిందని సమాచారం.

పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి తాఖీదులు

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంపై కాంగ్రెస్ పార్టీ, నిరుద్యోగులు హైకోర్టులో పిటిషన్: ఇదిలావుండగా టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంకు సంబంధించి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి సిట్ అధికారులు సోమవారం నోటీసులు జారీ చేశారు. ఈ స్కాంలో కెటిఆర్ పిఎ తిరుపతి వాస్తం వున్నట్లు రేవంత్ రెడ్డి పలుమార్లు మీడియాతో ఆరోపించడం తెలిసిందే. దీనిపై స్పందించిన సిట్ అధికారులు రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ చేయడంతో పాటు ఇందుకు తగిన ఆధారాలు సమర్పించాలని కోరారు. బంజారాహిల్స్‌లోని రేవంత్ రెడ్డి ఇంటికి వచ్చిన సిట్ అధికారులు ఆయన ఇంట్లో లేక పోవడంతో ఇంటికి నోటీసులు అంటించారు. కాగా తనకు సిట్ అధికారులు నోటీసులు జారీ చేయడం ఊహించినదేనని రేవంత్ రెడ్డి ఆదిలాబాద్‌లో సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. తనకు ఇప్పటి వరకు సిట్ నుంచి ఎలాంటి తాఖీదులు అందలేదని, అందితే కచ్చితంగా స్పంది స్తానని తన వద్ద వున్న ఆధారాలు ఇస్తానని ఆయన తెలిపారు. ఈ కేసులో మంత్రి కెటిఆర్‌కు కూడా సిట్ అధికారులు నోటీసులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కెటిఆర్‌ను విచారణకు పిలవాలని, సిట్ అది కారులకు ఈ విషయంలో ధైర్యం వుందా? అని ఆయన ప్రశ్నించారు. మరోవైపు టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో అన్ని విషయాలను నిగ్గు తేల్చాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ తరపున హైకోర్టులో దాఖలయిన పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో పాటు కొందరు నిరుద్యోగులు కూడా ఇదే అంశంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరగనుంది. వాస్తవానికి సోమవారందీనిపై విచారణ జరగాల్సివున్నా దీనిని వాయిదా వేయా లని కాంగ్రెస్‌నాయకులు కోరడంతో స్పందించిన హైకోర్టు వారి వినతిని మన్నించింది.

స్కామ్‌ల ఘనత బాబుదే

స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో కీలకపాత్ర ఆయనదే

371 కోట్లు హారతి కర్పూరం చేయడం అన్యాయం

ఎపిలో మొదలై విదేశాలకు పాకిన స్కాం: ఎపి సిఎం జగన్

విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి: దేశంలో అత్యంత నిపుణతతో ప్రభుత్వ, ప్రజల సొమ్మును దోచుకోవడం విపక్షనేత చంద్రబాబు అని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. స్కిల్ డెవలప్‌మెంటు కుంభకోణం రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే కీలకంగా వ్యవహరించిన సూత్రదారి చంద్రబాబు అన్నారు. నమ్మిన జనాన్ని,అయిన వాళ్లని మోసగించడంలో ఆయన ఆరితేరిపోయా రన్నారు. శాసనసభలో సోమవారం స్కిల్ డెవలప్ మెంట్ స్కాంపై జరిగిన చర్చలో సిఎం జగన్ ఉద్వేగంతో మాట్లాడుతూ స్కిల్ పేరిట చంద్రబాబు ప్రభుత్వం అడ్డంగా దోచుకుందన్నారు.డబ్బులు దోచేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు.డబ్బులు కొట్టేయడంలో చంద్రబాబు చూపించిన అతి పెద్దస్కిల్ ఇదన్నారు.రూ.371 కోట్లు హారతి కర్పూరంలా మాయం చేసారు.ఈ డబ్బులను డొల్ల కంపెనీ ద్వారా మళ్లించారు.విదేశీ లాటరీ తరహాలో స్కాంకు పాల్పడ్డారన్నారు. పక్కా స్కిల్డ్ క్రిమినల్ చేసిన స్కామ్ ఇది అన్నారు.నారా చంద్రబాబు నాయుడు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సిఎం జగన్ మండిపడ్డారు.కేబినేట్‌లో ఒకటి చెప్పి వాస్తవంగా మరొకటి చేసారన్నారు.ఈ స్కామ్ ఎపిలో మొదలై విదేశాలకు పాకిం దన్నారు. విదేశాల నుంచి డొల్ల కంపెనీల ద్వారా తిరిగి సొమ్ము రాష్ట్రానికి వచ్చిం దన్నారు. వ్యూహం ప్రకారం ముఠాగా ఏర్పడి రూ.371కోట్లు కొట్టేశారన్నారు,.చంద్రబాబు ముఠా విజన్ ప్రకారం స్కామ్ చేసారన్నారు. దోచేసిన డబ్బు ఎలా జేబులోకి తెచ్చుకోవాలో బాబుకు తెలుసున్నారు. ఇన్వెస్టిగేషన్ చేస్తే ఏం చేయాలో బాబు పక్కాగా ప్లాన్ చేసాడన్నారు. ఇవన్ని ఒక క్రిమినల్ మాత్రమే చేయగలడన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే ఈ స్కాం ఊపిరిపోసుకుందన్నారు.ఏదైనా ప్రాజెక్టు చేపడితే పూర్తి చర్చ జరగాలన్నారు.చంద్రబాబు టెండర్ల ప్రక్రియకూడా చేపట్టలేదన్నారు. లోపాయికారీ ఒప్పందంతో దొపిడికి పాల్పడ్డారన్నారు. సీమెన్స్ అనే ప్రైవేటు సంస్థ రూ.3వేలు కోట్లు ఇస్తోందని ప్రచారం చేసారన్నారు.ఒక్క ప్రైవేటు కంపెనీ ఎక్కడైనా రూ.మూడు వేలు గ్రాంట్ ఇస్తుందా? డీపీఆర్‌ను సైతం తయారు చేయించలేదన్నారు.సీమెన్స్ కంపెనీలోని వ్యక్తితో లాలూచిపడ్డారు. చంద్రబాబు అన్ని నిబంధనలను బేఖాతరు చేసారు.ఆయన చెప్పిందు వేదం అన్నట్లుగా ప్రవర్తించారు.

ఈ స్కామ్‌పై చంద్రబాబు అనుకూల మీడియా ఎందుకు ప్రస్తావించలేదన్నారు. స్కామ్ దత్తపుత్రుడు కుడా మౌనంగా ఉన్నాడన్నారు. దోచుకో, పంచుకో, తినుకో అన్నదే వారి విధానమన్నారు.ఎవరు రాయడం, ఎవడూ చూపడన్నారు. ఎవరు అడగడన్నారు. ఈ స్కామ్‌పై ఎందుకు ప్రభుత్వ ప్రతికూల ప్రసార మాధ్యమాలు ఎందుకు స్పందించాడన్నారు.ఆరు క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని జీవోలో చెప్పారు.ఒక క్లస్టర్ రూ.546 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు.మిగిలిన రూ.3వేలు కోట్లు సీమెన్స్ ఇస్తుందని ప్రచారం చేసారు.కేబినేట్ నిర్ణయం ఒప్పందానికి సంబంధం లేకుండా జీవో స్వరూపాన్ని మొత్తం మార్చేసారు. జీవో వేరే,ఒప్పందం వేరు అన్నారు.మరి సంతకాలు ఎలా చేసారన్నారు.ఈ ప్రాజెక్ట్ మొత్తంలో చంద్రబాబు కీలక పాత్ర అన్నారు. ఆరు క్లస్టరు ఏర్పాటు చేసామని జీవోలో చెప్పారు.ఒక క్లస్టర్ రూ.546 కోట్లు ఖర్చు చేస్తామన్నారు.మిగిలిన రూ.3వేల కోట్లు సీమెన్ ఇస్తుందని జీవోలో చెప్పారు.90శాతం సీమెన్స్ 10శాతం ప్రభుత్వం భరిస్తుందన్నారు.

నేడు లేదా రేపు సిఎం కెసిఆర్ జిల్లాల పర్యటన

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి20: వడగళ్ల వాన ప్రభావిత జిల్లాల్లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మంగళవారం లేదా బుధవారం పర్యటించనున్నారు. వడగళ్ల వాన వల్ల జరిగిన నష్టం వివరాలను తెప్పించాలని సంబంధిత జిల్లా మంత్రులను,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించారు. రిపోర్టుల పరిశీలన తర్వాత నిర్ణయం తీసుకొని ఎక్కువ నష్టం వాటిల్లిన జిల్లాల పర్యటనకు సిఎం కెసిఆర్ బయలుదేరనున్నారు.

పేపర్ లీక్ ప్రకంపనలతో వేడెక్కుతున్న జగిత్యాల

టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపణలు ప్రధాన కారణం

అందరి దృష్టి జగిత్యాల జిల్లా పైనే

నిందితుడి ఇల్లు, గ్రామ పంచాయతీ కార్యాలయం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త: ఉద్యమాల గడ్డ అయిన జగిత్యాల జిల్లా ఎందులోను తక్కువగా లేనట్లుగా రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న టిఎస్పి పిఎస్సి పేపర్ లీక్ వ్యవహారం లోను ప్రధాన పాత్ర,సూత్రదారులుగా జగిత్యాల జిల్లా వాసులు ఉన్నట్లు ఆరోపణలు రావడంతో రాష్ట్రంలోనే చర్చనీయాంశంగా మారింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పిఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీల వ్యవహారంలో జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన అట్ల రాజశేఖర్‌రెడ్డి ఎ-2 నిందితుడిగా ఉండటంతో జగిత్యాల జిల్లా తెరపైకి ఎక్కింది.అంతే కాకుండా రాజకీయ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో పాటు,టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆరోపిస్తున్నట్లుగా మల్యాల మండలం నుండి వందలాది మంది గ్రూప్ 1 లో ఉన్నత మార్కులు సాధించారని అందుకు కారణం మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన మంత్రి పిఎ ఉండట మేనని,వందలాది మంది గ్రూప్ 1లో అనేక మార్కులు సాధించారని పేర్కొంటున్నారు.దీంతో ఒక్కసారిగా జగిత్యాల జిల్లాతో పాటు మల్యాల మండలం రాష్ట్రంలోనే మారుమోగుతోంది.మల్యాల మండలానికి చెందిన మంత్రి పిఎ ఉండటంతోనే పలువురికి సహకరించడంతో అనేక మంది గ్రూప్ 1 లో అర్హత సాధించారని దీనిపై పూర్తి స్థాయి విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వస్తా యనడం జిల్లాలో చర్చనీయాంశమైంది. అంతేకాకుండా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పేపర్ లీక్‌తో మల్యాల మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయ కులకే గ్రూప్1 లో అర్హత సాధించారని ఆరోపించడం కూడా జిల్లాలో చర్చనీయాంశమైంది.దీంతో కాంగ్రెస్, బిజెపి నాయకులు ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారంపై ఎ-2 నిందితుడిగా రాజశేఖర్ ఉండటం మంత్రి పిఏగా పోతా రం వాసి ఉండటంతో మల్యాల మండలానికి వందలాది మందికి గ్రూప్ 1లో అర్హత సాధించారని పూర్తి స్థాయిలో విచారణ చేయడంతోనే జగిత్యాల జిల్లా రోజురోజుకు వేడె క్కుతున్నది. దీంతో జగిత్యాల జిల్లాతో పాటు మల్యాల మండలంలో విజిలెన్స్ అధికారులు విచారణ చేపడు తున్నారు.గత రెండు మూడు రోజుల నుండి విజిలెన్స్ అధికారులు పేపర్ లీకేజీతో ఎ-2 నిందుతుడిగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి తాటిపల్లి గ్రామంలో అలాగే మంత్రి పిఏ పోతారం గ్రామంతో పాటు గ్రూప్ 1 ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను విజిలెన్స్ అధికారులు అన్ని విధాలుగా విచారణ చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఉద్యోగాల కోసమై రెండు సంవత్సరాల పైబడి కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకొని ఉద్యోగాలు సాధిస్తామని తల్లిదండ్రుల కలలు నెరవేరుస్తామని ఎంతో ఆశ పెట్టు కున్న నిరుద్యోగులు టిఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రం లీక్ కావ డంతో రాష్ట్ర ప్రభుత్వం పరీక్షల రద్దు చేయడంతో నిరుద్యోగుల ఆశలు నిరాశలయ్యాయి.ఈ పేపర్ లీక్ వ్యవహా రంలో జగిత్యాల జిల్లాలోని మల్యాల మండల వాసులు ఉండడంతో,గతంలో 2016 నుండి ఇప్పటివరకు ఎవరెవరి పాత్ర ఉన్నదో తెలియడం లేదని,సిట్టింగ్ జడ్జి, సిబిఐతో పూర్తి విచారణ చేపడితేనే వాస్తవాలు బయటకు వస్తాయని బిజెపి,కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు పదేపదే తెలుపడంతో టిఎస్పీఎస్సీలో ఈ పేపర్ లీక్ వ్యవహా రంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే బాధ్యులవుతారా ? ఉద్యోగులు బాధ్యులవుతారో తెలియని పరిస్థితి ఉన్నదని జగిత్యాల జిల్లా వాసులు చర్చించుకుంటున్నారు.

25 నుంచి సిపిఐ ప్రజా పోరు యాత్ర

- **బయ్యారం నుంచి ఖాజీపేట వరకు కొనసాగింపు**
- **ఏప్రిల్ 9న సీపీఎంతో కలిసి ఉమ్మడి సభ**
- **సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: పునర్విభజన చట్టాల హామీల అమలు కోరుతూ సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి ఈ నెల 25 నుంచి ప్రజా పోరు యాత్రను చేపట్టనుంది. బయ్యారం నుంచి ఈ యాత్రను చేపట్టనున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలను పార్టీ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మ, తక్కెళ్లపల్లి శ్రీనివాసరావుతో కలిసి కూనంనేని సోమవారం ముగ్దూమ్ భవన్‌లో మీడయాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ ఈ నెల 25 నుంచి ప్రజా పోరు యాత్ర పేరుతో పాదయాత్రను చేపడుతున్నట్లు కూనంనేని సాంబశివరావు తెలిపారు. మొత్తం 12 రోజులు 770 కిలోమీటర్లపాటు పాదయాత్ర సాగుతుందని వెల్లడించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు పునర్విభజన చట్టంలోని హామీలను అమలు చేయడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని సాంబశివరావు విమర్శించారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమను స్థాపించాలని, ఖాజీపేటలో రైల్వే పరిశ్రమను ఏర్పాటు చేయాలని, ములు గులో గిరిజన విశ్వవిద్యాలయానికి నిధులు కేటాయించాలని , బొగ్గు గనుల ప్రైవేటుకరణ నిలిపివేయాలనే డిమాండ్లతో పార్టీ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు నేతృత్వంలో పాదయాత్రను నిర్వహి స్తున్నట్లు తెలి పారు. ఈ నెల 25న మధ్యాహ్నం 3 గంటలకు బయ్యారంలో పాదయాత్ర సందర్భంగా బహిరంగ సభను నిర్వహించనున్నట్లు కూనంనేని తెలిపారు. ఏప్రిల్5న హన్మకొండలోని కుడా గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభతో ముగింపు చేయనున్నట్లు చెప్పారు. సీపీఐ, సీపీఎం మరింత కలసికట్టుగా కార్యాచరణతో పనిచేయాలని.. ఎన్నికల్లోనూ ఖచ్చితంగా కలిసి ఉండాలని నిర్ణయించినట్లు కూనంనేని తెలిపారు.అందులో భాగంగానే ఏప్రిల్ 9న హైదరాబాద్‌లో సీపీఐ, సీపీఎంల మండల పార్టీ నాయకుల నుంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఉమ్మడి సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇలా నిర్వహించడం ఇదే తొలిసారి అని సాంబశివరావు తెలిపారు. టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్-1 పేపర్ లీకేజీ వ్యవహారంలో చైర్మన్‌జనార్ధన్‌రెడ్డి బాధ్యత వహించి రాజీనామా చేయాలని కూనంనేని సాం బశివరావు డిమాండ్ చేశారు. పరీక్షను రద్దు చేయడం సంతోషకరమైన ప్పటికీ జరిగిన దానికి నైతిక బాధ్యత వహించి పొరపాటు అని చెప్పాలని కోరారు.

ఖర్గే చాంబర్‌లో ప్రతపక్షాల భేటీకి

బిఆర్ఎస్, ఎస్పి డుమ్మా

హాజరైన ఆప్, ఆర్‌జెడి, జెడి(యు),ఎన్‌సిపి, వామపక్షాలు

న్యూఢిల్లీ, మార్చి 20: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేకు చెందిన పార్ల మెంట్ చాంబర్‌లో సోమవారం జరిగిన ప్రతిపక్ష పార్టీల సమావేశానికి బిఆర్

ఎస్, సమాజవాదీపార్టీలు డుమ్మా కొట్టాయి. అయితే, ఈ రెండు పార్టీలు ఆ తర్వాత ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నాయి. టిఎంసి ఇప్పటికే కాంగ్రెస్‌కు దూరంగా ఉంటుండగా, ఆప్ తరపున ప్రతి పక్షాల భేటీకి హాజరయ్యారు. ఖర్గే చాంబర్‌లో హాజరైన వారిలో డిఎంకె, ఆర్‌జెడి,సిపిఐ(ఎం), సిపిఐ,ఎన్‌సిపి, జెడి(యు), ఐయుఎంఎల్, శివసేన (ఉద్ధవ్),జెకెఎన్‌సి,ఎండిఎంకె, ఆర్ఎస్‌పి,కేరళ కాంగ్రెస్, జెవిసికె పార్టీల నేతలున్నారు. పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన తర్వాత అధికార, ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఉభయసభలు వరుసగా వాయిదా పడుతున్న విషయం తెలిసిందే. లండన్‌లో చేసిన వ్యాఖ్యలకు రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పాలని బిజెపి పట్టుపడుతుండగా, అదానీ..హిండెన్‌బర్గ్ వ్యవహారంలో సంయుక్త పార్ల మెంటరీ సంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ వివాదాల మధ్య ఎలాంటి చర్చలు జరగకుండానే ఉభయసభలూ వాయిదా పడుతున్నాయి.

అనుమతిస్తే నేడు వివరణ ఇవ్వనున్న రాహుల్: లోక్‌సభలో రాహుల్‌గాంధీ మాట్లాడేందుకు మంగళవారం సమయం ఇవ్వాలని కోరామని ఖర్గే తెలిపారు. ఒక వేళ స్పీకర్ అనుమతిస్తే రాహుల్ మాట్లాడతారని ఖర్గే అన్నారు. గతవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను కలిసిన రాహుల్..తాను లండన్‌లో చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చేందుకు అవకాశమివ్వాలని కోరారు. ఈ నెల ప్రారంభంలో లండన్‌లోని ఓ వేదికపై ప్రసంగిస్తూ.. దేశంలో ప్రజాస్వామ్యం దాడికి గురవుతోందని రాహుల్ విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై బిజెపి ఆగ్రహం వ్యక్తం చేసింది. భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యాన్ని రాహుల్ ఆహ్వానించారని బిజెపి విమర్శిస్తోంది. రాహుల్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తోంది.

పంట నష్టపోయిన రైతులను పరామర్శించండి

బిఆర్ఎస్ నేతలు,ఎమ్మెల్యేలతో కెటిఆర్ టెలికాన్ఫరెన్స్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి20: పార్టీ ఆత్మీయ సమ్మే ళనాల్లో తెలంగాణ ప్రగతిని వివరించడంతో పాటు మోడీ ప్రభుత్వ వైఫల్యా లు, దేశ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయాలను ప్రత్యే కంగా చర్చించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ నిధులు రాకుండా అడ్డుకోవడం... ఇవ్వాల్సినవి ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టి రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటున్న తీరును ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని అన్నారు. పార్టీ ఇన్‌చార్జీలు,పార్టీ ఎమ్మెల్యేలు,ఇతర ప్రజా ప్రతినిధులతో సోమవారం ఆయన ఢిల్లీ నుంచి టెలీకాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఆకాల వర్షాల వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న రైతులను స్థానిక వ్యవసాయ అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించాలని.. నష్టానికి గురైన వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లాలని కెటిఆర్ సూచించారు. రైతు సోదరులకు ప్రస్తుతం ఉన్న ఇబ్బందికర పరిస్థితుల్లో వారికి భరోసా ఇచ్చేలా, విశ్వాసం కల్పించేలా వారితో మమేకం కావాలని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సూచన మేరకు పంచాయతీరాజ్ రోడ్ల బలోపేతం అంశంపైన దృష్టి సారించి వర్షాకాలంలోపు పనులు పూర్తయ్యేలా సమన్వయం చేసుకోవాలని అన్నారు. గ్రామ స్థాయిలో ఉపాధి హామీతో పాటు పంచాయతీరాజ్ శాఖ,పట్టణ ప్రగతి,పల్లె ప్రగతి వంటి కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల బిల్లుల చెల్లింపుపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని కెటిర్ తెలిపారు. పనులను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఉపాధి హామీకి సంబంధించిన రూ.1300 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రాకుండా ఇంకా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో బిల్లుల చెల్లింపు ఆలస్యమైందని తెలిపారు. వచ్చే నెల 29 నాటికి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు పూర్తి కావాలన్న కెటిఆర్... ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేకంగా కార్యకర్తలకు ఇస్తున్న సందేశాన్ని అన్ని ఆత్మీయ సమ్మేళనాల్లో చదివి వినిపించాలని తెలిపారు.ప్రతి 10 గ్రామాలకు నాలుగైదు డివిజన్లకు కలిపి ఒక ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 20వ తేదీ నాటికి ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేసుకుంటే 25న నియో జకవర్గ స్థాయిలో పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించుకో బోతున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో,ప్రతివార్డులో జెండా పండుగ కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. ఏప్రిల్ 27న రాష్ట్ర స్థాయి పార్టీ ప్లీనరీ జరుగుతుందని, దీనికి పార్టీ ఆహ్వానించిన ప్రతినిధులు మాత్రమే హాజరవుతారని ఆయన తెలిపారు.

పెండింగ్ బిల్లులపై కేంద్రానికి నోటీసులు ఇస్తామన్న సుప్రీంకోర్టు

నోటీసులు జారీ చేయవద్దని కోర్టుకు విన్నవించిన తుషార్ మెహతా

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి20: సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వర్సెస్ రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ నడుస్తోంది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను ఆమోదిం చకుండా... గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తొక్కిపెట్టారంటూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం మరోసారి విచారణ జరిగింది. పిటీషన్‌ను విచారించిన ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం... ఈ కేసులో గవర్నర్‌కు నోటీసు ఇచ్చేందుకు నిరాకరించింది. కేంద్ర ప్రభు త్వానికి నోటీసులు ఇస్తామని వ్యాఖ్యా నించింది. గవర్నర్ తరఫున స్పం దించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా... శాసనసభ ఆమోదించిన బిల్లు లు... ఈమధ్యే రాజ్‌భవన్‌కు వచ్చాయని, బిల్లుల ఆమోదంపై పురోగతి తెలు సుకొని చెబుతానని, నోటీసులు జారీ చేయవద్దని సుప్రీంకోర్టుకు విన్నవిం చారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు విన్న న్యాయస్థానం... విచారణను ఈనెల 27కు వాయిదా వేసింది. ఉభయ సభలు ఆమోదించిన బిల్లులను రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోదించకుండా పెం డింగ్‌లో పెట్టారంటూ ప్రభుత్వం ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. గత సంవత్సరం సెప్టెంబర్ నుంచి 7 బిల్లులు... ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో ఆమోదించుకున్న 3 బిల్లులు కలిపి మొత్తం 10 బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా గవర్నర్ పెండింగ్‌లో పెట్టారంటూ రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. రాజ్‌భవన్ తీరు వల్ల ప్రజా ప్రభుత్వం చట్టసభల ద్వారా తీసుకొన్న నిర్ణయాలు అమలుకు నోచుకోవడం లేదని,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కుంటుపడ్డాయని 194 పేజీల పిటీషన్‌లో తెలిపింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం చట్ట సభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆమోదించడం లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపాలని ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. 163వ ఆర్టికల్ ప్రకారం ముఖ్యమంత్రి నేతృత్వంలోని కేబినెట్ సలహా మేరకు గవర్నర్ విధులు నిర్వహించాలి తప్ప... సొంతంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం లేదని తెలిపింది. పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ షంషీర్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తోందని వివరించారు. ఈ క్రమంలోనే చాలా కాలంగా గవర్నర్ వద్ద బిల్లులు పెండింగ్‌లో ఉండటంత

మూడో వన్డేకు అదేజట్టుతో టీమిండియా

ఎంతో కీలకం అయితే వాషింగ్టన్ సుందర్ రాక

చెన్నై: ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో చిత్తుగా ఓడిన టీమిండియా చివరిపోరుకు సిద్ధం అయింది. బుధవారం చెన్నైలోని చేపాక్‌స్టేడియం వేదికగా జరగనున్న మూడో వన్డేలో ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకునేందుకు రెడీ అవుతోంది. మూడు వన్డేలసిరీస్‌లో ఇరుజట్లు చెరొకమ్యాచ్ గెలిచాయి. చెన్నై వన్డే ఇపుడు ఫైనల్ మ్యాచ్. ఈమ్యాచ్‌లో గెలిచిన జట్టునే సిరీస్ వరించనున్నది. ఇరుజట్లు విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాయి. ముఖ్యంగా విశాఖ వన్డేలో పది వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిన టీమిండియా ఈ ఘోరపరాజయానికి బదులు తీర్చుకోవాలనే ప్రతీకారంతో రగిలిపోతోంది. మరోవైపు రెండో వన్డే విజయంతో ఉత్సాహంగా ఉన్న ఆసీస్ అదే జోరులో చివరి మ్యాచ్‌గెలిచి సిరీస్ కైవసంచేసుకోవాలనుకుంటున్నది. దాంతో చెన్నై వన్డేపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎలాంటి మార్పులు లేకుండానే బరిలోకి దిగాలని చూస్తోంది. చేపాక్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుందన్న భావనతో లోకల్‌బాయ్ వాషింగ్టన్ సుందర్‌ను తుదిజట్టులోకి తీసుకోవచ్చని అంచనా. అతడిని ఆడించాలని భావిస్తే అక్షర్‌పటేల్‌పై వేటుపడుతుంది. ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటే తప్ప అంతకుమించి మ్యాచ్‌లో మార్పులుండక పోవచ్చని అంచనా. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలం అయినా ఆతడి స్థానాన్ని భర్తీచేసే ఆటగాడు జట్టులో లేడు. ఇషాన్‌కిషన్‌ను ఆడించాలనుకుంటే తప్ప సూర్యప్లేస్‌కు ఢోకాలేదు. విశాఖ మ్యాచ్ తర్వాత రోహిత్‌కూడా సూర్యకు అండగా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్‌స్థానంలోనే సూర్యకుమార్‌ను ఆడిస్తున్నామని, వైట్‌బాల్‌క్రికెట్‌లో ఆతడి సత్తా నిరూపించుకున్నాడని, అలాంటివారికే ఎక్కువ ఛాన్స్‌లిస్తామన్నాడు.

మూడో వన్డేలో కూడా శుభమన్‌గిల్ రోహిత్‌తోకలిసి ఓపెనర్‌గా వస్తాడు. విశాఖలో కాస్త మెరుగుపడిన విరాట్ ఇన్నింగ్స్ డెలివరీకి ఔట్ అయ్యాడు. అతడు కూడా భారీ ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంది. సూర్యకు ఇది చావోరేవో మ్యాచ్. తొలివన్డేలో జట్టును గెలిపించిన రాహుల్ మరోసారి సత్తా చూపాల్సి ఉంది. హార్ధిక్ పాండ్యా, రవీంద్ర జడేజా బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌లోనూ సత్తాచూపించాలి. ఇక కుల్దీప్‌యాదవ్ స్పిన్నర్‌గా వస్తాడు.జడేజా అక్షర్‌పటేల్ స్పిన్ ఆల్‌రౌండర్లుగా ఉంటారు. వాషింగ్టన్ సుందర్‌ను ఆడిస్తే అక్షర్ బెంచ్‌కే పరిమితం. పేసర్లు మహ్మద్‌షమీ, వమ్మద్‌సిరాజ్ బరిలోకి వస్తారు. షమీకి రెస్ట్ ఇస్తే జయదేవ్ ఉనద్కత్, ఉమ్రాన్‌మాలిక్‌లలో ఒకరు ఉంటారు. ఇక తుదిజట్టులో రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, విరాట్ కోహీ, సూర్యకుమార్‌యాదవ్, కెఎల్‌రాహుల్, హార్ధిక్ పాండ్యా, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్; వాషింగ్టన్ సుందర్; కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌షమీ ఉమ్రాన్‌మాలిక్ మహ్మద్‌సిరాజ్‌లు ఉండవచ్చని ఫ్యాన్స్ అంచనాలుగా ఉన్నాయి.

శ్రీలంకపై న్యూజిలాండ్ గెలుపు

రెండు టెస్టుల సిరీస్ కివీస్ కైవసం

వెల్లింగ్టన్: శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 58 పరుగుల తేడాతో విజయం సాధించింది. రెండు టెస్టుల సిరీస్‌ను 2:0తో గెలుపొందింది. అంతకుముందు క్రైస్ట్‌చర్చ్ వేదికగాజరిగిన తొలి టెస్టులోన్యూజిలాండ్ చివరి బంతికి విజయం సాధించింది. రెండో టెస్టులో డబుల్‌సెంచరీచేసిన నికోల్స్ ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలవగా సెంచరీతో తొలి టెస్టులో కివీస్‌ను గెలిపించడంతోపాటు రెండో టెస్టులో ద్విశతకం బాదిన కేన్ విలియమ్సన్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. వెల్లింగ్టన్ టెస్టులో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 580/4 వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. మాజీ కెప్టెన్‌కేన్ విలియమ్సన్ 296 బంతుల్లో 215 పరుగులుచేసాడు.హెన్రీ నికలోస్ 240 బంతుల్లో 200 పరగులకు నాటౌట్‌గా నిలిచాడు. భారీ లక్ష్యంతో బరిలోకిదిగిన శ్రీలంక 164 పరుగులకే మొదటి ఇన్నింగ్స్‌లో కుప్పకూలింది. కెప్టెన్ కరుణరత్నే 89 పరుగులు మినహా ఇతర ఆటగాళ్లెవరూ అర్థసెంచరీ నమోదుచేయలేదు. తొలి ఇన్నింగ్స్‌లో 416 పరగుల భారీ ఆధిక్యం సాధించిన న్యూజిలాండ్ ప్రత్యర్థిని ఫాలో ఆన్ ఆడించింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ శ్రీలంక తేలిగ్గా తలవంచుతుం దనిభావించినా లంకజట్టు అద్భుత పోరాటపటిమను చూపించింది. 142 ఓవర్లపాటు బ్యాటింగ్‌చేసిన లంక 358 పరుగులుచేసింది. తొలి ఇన్నింగ్స్‌లో లంకపరువు కాపాడే యత్నంచేసిన కెప్టెన్‌కరుణరత్నే రెండో ఇన్నింగ్స్‌లోనూ అర్థసెంచరీచేసాడు. కుశాల్ మెండిస్ 50, దినేశ్ చండీమల్ 62 అర్థశతకాలు బాదగా ధనంజయ డిసిల్వా రెండుపరుగుల తేడాతో సెంచరీచేసే అవకాశాన్ని కోల్పోయాడు. ప్రధానబ్యాటర్లు రాణించడంతో ఫాలోఆన్ ఆడిన శ్రీలంక పోరాడింది. కానీ సాధించాల్సిన లక్ష్యం భారీగాఉండటంతో ఇన్నింగ్స్ 58 పరుగుల తేడాతో శ్రీలంక ఓటమి పాలయింది.

గుజరాత్‌పై యుపి వారియర్స్ గెలుపు

ముంబయి: మహిళా ప్రీమియర్‌లీగ్ 2023లో ఉత్కంఠ భరితంగాసాగిన మ్యాచ్‌లో గుజరాత్‌జెయింట్స్‌పై యూపి వారియర్స్ ఘనవిజయం సాధించింది. ప్లే ఆఫ్ బెర్త్ ఖరారుచేసుకుంది. తద్వారా లీగ్‌నుంచి రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు విరమించాల్సివచ్చింది. పాయింట్లపట్టికలో తొలిరెండుస్థానాల్లో ఉన్న ముంబయి ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ గతంలోనే ప్లే ఆఫ్స్‌కు చేరుకోగా తాజా విజయంతో వారియర్స్ ప్లే ఆఫ్‌బెర్త్ కన్‌ఫర్మ్‌చేసుకుంది. తొలుత బ్యాటింగ్‌చేసిన జెయింట్స్ దయాలన్ హేమలత 33 బంతుల్లో 57పరుగులుచేసింది. ఆష్లే గార్డ్‌నర్ 39 బంతుల్లో 60 పరుగులుచేసింది. గ్రేస్ హ్యాజ్ 41 బంతుల్లోనే 72 పరుగులుచేసింది. విధ్వంసక ఇన్నింగ్స్‌తోమెరిసి జట్టును ప్లే ఆఫ్స్‌కు చేర్చారు. చివరిలో సోఫీ ఎక్లెస్టోన్ 13 బంతుల్లో 19 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. 19వ ఓవర్‌లో ఐదో బంతిని ఎక్లెస్టోన్ బౌండరీకి తరలించడంతో వారియర్స్ జట్టు మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 39 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన వారియర్స్‌ను తహేల మెక్‌గ్రాత్ బాధ్యతాయుత మైన ఇన్నింగ్స్‌తోగ్రేస్ హ్యారిస్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో గెలిపించారు.

వాణిజ్యం

ఉద్యోగులను నిలువరించేందుకు 'ఆపిల్' కసరత్తు

వాషింగ్టన్, మార్చి 20: మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా, ట్విట్టర్ ఇలా బడా టెక్ సంస్థలన్నీ ఉద్యోగులను భారీస్థాయిలో తొలగించాయి. ఈ బాటపట్టని ఒకే ఒక సంస్థ ఆపిల్. ఇప్పటి వరకూ ఆపిల్ ఉద్యోగుల తొలగింపునకు పూనుకోలేదు. అయితే ఉద్యోగులను కాపాడుకుననే క్రమంలో ఆపిల్ విశ్వప్రయత్నమే చేస్తోంది.



ఖర్చులను తగ్గించుకుంటూ దుబారా ఖర్చులకు కత్తెర వేస్తోంది. అంతేకాకుండా కొందరు ఉన్నతోద్యోగులకు బోనస్‌లు కూడా నిలిపివేసింది.

కొత్త ఉద్యోగులను కూడా పరిమిత సంఖ్యలోనే తీసుకుంటోంది. లేఆఫ్ బాటపట్టకుండా ఉండేందుకు ఆపిల్ యాజమాన్యం శతవిధాలుగా ప్రయత్ని స్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఆపిల్ టాప్ ఎగ్జిక్యూటివ్‌లు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా కొత్తతరం హోంపాడ్ ఉత్పత్తి ప్రారంభాన్ని వాయిదా వేస్తున్న ఆపిల్, ఆర్థికవనరు లను తక్షణ అవసరాలకు కేటాయిస్తోందని తెలిసింది. యేటా రెండు సార్లు ఉద్యోగులకు ప్రమోషన్లు, బోనస్‌లు ఇచ్చే ఆపిల్ సుమారు ఈ విషయాల్లో దూకుడు తగ్గించింది. వృధా ఖర్చులు తగ్గించే క్రమంలో వివిధ శాఖలకు కేటాయించిన బడ్జెట్‌లో కోతలు విధించింది. అంతేకాకుండా ఖర్చులు తగ్గించుకునేందుకు ఉద్యోగుల పర్యటనలకు కూడా కత్తెర వేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగులను తొలగిస్తే, ఆపిల్ నాయకత్వం తప్పు చేసిందన్న సంకేతాలు వెళతాయని ఆపిల్ భావిస్తోంది. అంతేకాకుండా ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు అనుకున్న దానికంటే మరింత దిగదుడుపుగా ఉన్నాయన్న భావన కూడా మొదలవుతుందని ఆపిల్ యాజమాన్యం అభిప్రాయంగా ఉన్నట్లు తెలుస్తోంది.

క్రెడిట్ స్యూయిస్‌తో యుబిఎస్ డీల్!

జెనీవా, మార్చి 20: ఆర్థిక కష్టాల్లో చిక్కుకున్న స్విట్జ ర్లాండ్ బ్యాంకు క్రెడిట్‌స్యూయిస్‌ను కొనుగోలు చేసేందుకు ఆదేశంలోని దిగ్గజ బ్యాంకు యుబిఎస్ ముం దుకు వచ్చింది. ఈ కొనుగోలు ఒప్పందం విలువ 3.2 బిలియన్ డాలర్లు. ఈ పరిణామంతో అంతర్జాతీయంగా బ్యాంకింగ్ వ్యవస్థ లో వస్తోన్న ఆందోళనలకు తెరపడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. క్రెడిట్ స్యూయిస్ పతనం ఖాయమనే విషయం ఇటీవలే తెరపైకి వచ్చి న విషయం విదితమే. అప్పటినుంచి దాన్ని రక్షించేందుకు స్విట్జర్లాండ్ ప్రభుత్వం సహా ఆ దేశ నియంత్రణాసంస్థలు తీవ్రంగా కృషి చేశాయి. అందులో భాగంగా యుబిఎస్‌తో చర్చలు జరిపాయి. ఎట్టకేలకు ఒప్పందం ఖరారయ్యేలా చూశాయి. 166యేళ్ల చరిత్ర ఉన్న క్రెడిట్ స్యూయిస్ ఒకప్పుడు స్విట్జర్లాండ్ ప్రతిష్టకు మకు టంలా నిలిచింది. అలాం టిది గడ్డు పరిస్థి తులు ఎదు ర్కో వడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఇది కేవలం స్విట్జర్లాండ్ ఆర్థిక వ్యవస్థకేకాకుండా యావత్ ప్రపంచ బ్యాంకింగ్ వ్యవస్థను కుదుపులకు లోను చేసే అవకాశం ఉందని ప్రభుత్వం గ్రహించింది. స్విట్జర్లాండ్ రైల్ నెట్‌వర్క్‌కు నిధులు సమకూర్చడమే లక్ష్యంగా 1856లో క్రెడిట్ స్యూయిస్ ఏర్పాటైంది. అక్కడి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ ఆర్థిక రంగంలో కీలక సంస్థగా మారింది. ఓ దశలో అమెరికా దిగ్గజమైన జెపి మోర్గాన్ చేజ్‌తో పోటీ పడిం ది. కానీ గత కొన్ని దశాబ్దాలుగా అనేక కుంభకోణాలు ఈ బ్యాంకులో వెలుగులోకి వచ్చాయి. సమస్యల నుంచి గట్టెక్కించే సంస్కరణల ఫలాల్ని నిర్వహణ లోపాలు నీరుగార్చాయి. మరోవైపు అనేక వివాదాలు చుట్టుముట్టి కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చింది. ఫలితంగా సంస్థ ప్రతిష్ట మసకబారింది. ఇన్వెస్టర్ల విశ్వాసం సన్న గిలింది. అమెరికాలోని సిలికాన్ వ్యాలీ బ్యాంకు పతనంతో అందరి కళ్లూ క్రెడిట్ స్యూయిస్‌పైకి మళ్లాయి. బ్యాంకింగ్‌వ్యవస్థలో చోటు చేసుకుంటున్న పరిణామాలను నిశితం గా గమనిస్తున్న సౌదీ నేషనల్ బ్యాంకు ఇకపై క్రెడిట్ స్యూయిస్‌కు నిధులు సమ కూర్చే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని తేల్చిచెప్పింది. దీంతో ఆందోళన తీవ్ర మైంది. స్టాక్ మార్కెట్లలోని షేర్ల పతనం ఊపందుకుంది. స్విస్ కేంద్ర బ్యాంకు ఆఫర్ చేసిన 54 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం కూడా ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపలేక పోయింది. చేసేదిలేక ప్రభుత్వమే రంగంలోకి దిగింది. క్రెడిట్ స్యూయిస్ పూర్తి షేర్లను 3 బిలియన్ స్విస్ ఫ్రాంక్స్‌తో యుబిఎస్ కొను గోలు చేస్తుంది. దీని కోసం 100 బిలియన్ ఫ్రాంక్ల క్రెడిట్ లైన్‌ను స్విస్ నేషనల్ బ్యాంకు సమకూరుస్తుంది. క్రెడిట్ స్యూయిస్ ఆస్తుల వల్ల సంభవించబోయే నష్టాలకుగానూ స్విస్ ప్రభుత్వం 9 బిలియన్ ఫ్రాంక్‌ల గ్రాంట్ ద్వారా పూచీకత్తు అందచేస్తుంది. 16 బిలియన్ ఫ్రాంక్‌లు విలువ చేసే క్రెడిట్ స్యూయిస్ బాండ్ల విలువను కోల్పోతాయి. క్రెడిట్ స్యూయిస్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ విభాగాన్ని యుబిఎస్ క్రమంగా కుదిస్తుంది.

ఇకపై ఫ్లాగ్ స్టార్ బ్యాంకుగా మారనున్న సిగ్నేచర్ బ్యాంకు

వాషింగ్టన్, మార్చి 20: అమెరికాలో బ్యాంకింగ్ విధ్వంసం కొనసాగుతోంది. చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా ఒకే నెలలో మూడు బ్యాంకు లు దివాలా తీశా యి. ఈ క్రమంలో చెలరేగిన ఆందో ళనలను తగ్గించడాని కి రెగ్యులేటరీ సంస్థ లు చర్యలు చేపట్టా యి. ఈ పరిస్థితుల నేపథ్యంలో కుప్పకూలిన సిగ్నేచర్ బ్యాంకును న్యూయార్క్ కమ్యూనిటీ బ్యాంకును 2.7 బిలియన్ డాలర్లకు కొను గోలు చేయాలని నిర్ణయించింది. ఈ డీల్‌లో భాగంగా సోమవారం నుంచి సిగ్నేచర్ బ్యాంకుకు చెందిన 40 శాఖలు ఫ్లాగ్ స్టార్ బ్యాంకుగా మానున్నట్లు వెల్లడించారు. ఫ్లాట్ స్టార్ బ్యాంకు అనేది న్యూయార్క్ కమ్యూనిటీ బ్యాంకు సబ్సిడరీ అని ఫెడరల్ డిపాజిట్ వెల్లడించింది. ఈ డీల్ ద్వారా సిగ్నేచర్ బ్యాంకుకు సంబంధించిన 38.4 బిలియన్ డాలర్ల ఆస్తుల ను ఈ డీల్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు. సిగ్నేచర్ బ్యాంకు రుణాలలో 60 బిలియన్ డాలర్ల రిసీవర్‌షిప్‌లో ఉంటాయని, వాటిని సకాలంలో విక్రయిస్తామని అధికారులు తెలిపారు. రెగ్యులేటర్లు మూసివేసే సమయానికి సిగ్నేచర్ యుఎస్ చరిత్రలో మూడవ అతిపెద్ద బ్యాంకు వైఫ ల్యంగా నమో దైంది. డిసెంబరు 31, 2022 నాటికి సిగ్నేచర్ బ్యాంకు వద్ద మొత్తం 88.6 బిలియన్ డాలర్ల డిపాజిట్లను కలిగి ఉంది. అయితే బ్యాంకులు మునిగిపోవడంతో చాలా మంది డిపాజిటర్లు తమ డబ్బుల కోసం బ్యాంకుల వద్ద క్యూ కడుతున్నారు. డబ్బును సురక్షితంగా కస్టమర్లు తిరిగి పొందవచ్చని రెగ్యులేటరీ స్పష్టం చేసింది. ప్రజల్లో భయాందోళనలను తగ్గించేందుకు వారు చర్యలు వేగవంతం చేశారు.

Azadi Ka Amrit Mahotsav

G20 భారత్ 2023 INDIA

GST పన్ను చెల్లింపుదారులకు గమనిక!

2023-24ఆర్థిక సంవత్సరానికి GST కాంపోజిషన్ పథకాన్ని

అగ్రిగేట్ వార్షిక టర్నోవర్ నిర్దిష్ట పరిమితిలో ఉన్నవారు వినియోగించుకోవచ్చును

2023, 31వ మార్చి నాటికి

కాంపోజిషన్ పథకాన్ని ఉపయోగించుకోదలచిన అర్హులైన పన్ను చెల్లింపుదారులు GST పోర్టల్ (www.gst.gov.in) పై ఈ దిగువ చర్యలను నిర్వహించి ఆ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.

పన్ను చెల్లింపుదారుల ఇంటర్ ఫేస్‌కు లాగిన్ అవ్వండి

కాంపోజిషన్ లెవీ ప్రయోజనానికి సర్వీస్‌లు > రిజిస్ట్రేషన్ > అప్లికేషన్‌లకు వెళ్లండి

GST CMP-02 ఫారం పూర్తిచేసి దాఖలు చేయండి

ఇప్పటికే కాంపోజిషన్ పథకాన్ని ఉపయోగించుకొంటున్న వారు అటువంటి అర్హులైన పన్ను చెల్లింపుదారు, వారు అర్హులైనట్లయితే CMP-02 ఫారం దాఖలు చేయవలసిన అవసరం లేదు



సరఫరాదారుల రకం		# 2022-23 ఆర్థిక సంవత్సరంలో వార్షిక టర్నోవర్ యొక్క ఎగ్రిగేట్
గూడ్స్ యొక్క సరఫరాదారుడు	08 నిర్దిష్ట రాష్ట్రాలలో రిజిష్టరు అయిన పన్ను చెల్లింపుదారులు	రూ.75 లక్షల వరకు
	ఇతర రాష్ట్రాలలో రిజిష్టరు అయిన పన్ను చెల్లింపుదారులు	రూ.150 లక్షల వరకు
సర్వీస్‌ల యొక్క సరఫరాదారునికి		రు.50 లక్షల వరకు

మరిన్ని వివరాలకు స్కాన్ చేయండి

మరిన్ని వివరాలకు CGST చట్టం యొక్క సెక్షన్ 10, CGST నిబంధనల యొక్క 3-7 నిబంధన, మరియు నోటిఫికేషన్ నెం.14/2019-సెంట్రల్ ట్యాక్స్ తేదీ 07.03.2019 దయచేసి రిఫర్ చేయండి

GST కాంపోజిషన్ పథకం: స్వల్ప పన్ను చెల్లింపుదారులకు గొప్ప ప్రయోజనాలు

cbc 15502/13/0021/2223

Central Board of Indirect Taxes and Customs

@cbic_india @cbicindia @cbicindia @CBIC INDIA @cbic www.cbic.gov.in

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Superior Printers (P) Ltd. and published at plot No. 4 - 40/1, Alugunoor, Karimnagar-505527, Ph:2223355, 2277034, 35, FAX:2277036 ; Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No.APTEL/2001/7563.Postal Licence Regd. No. H/KAR/89/12-14